# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | గురువారం-04-సెప్టెంబర్- 2025 | సంపుటి : 3 | సంచిక : 98 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క జాతర

- వన దేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి
- రాష్ట్ర సచివాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ రూంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృ త్వంలో జరగగా మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వి వరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యే కంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ

మిగతా 2లో

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లకు సీఎం ప్రారంభోత్సవం
- బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

గత పదేళ్లపాటు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టించినా పదేళ్లలో 20 లక్షల మందికి ఇళ్లు వచ్చేవని అభిప్రాయపడ్డారు. రెండు పడక గదుల ఇళ్లు అంటూ ప్రజలను మభ్యపెట్టి ఒక్క

మిగతా 2లో



# మీ గొడవల్లోకి నన్ను లాగొద్దు

- హరీశ్ వెనుక రేవంత్ ఉన్నారన్న కవిత
- ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక తాను ఎందుకుంటానన్న రేవంత్
- బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ అని వ్యాఖ్య

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య అంతర్గత పోరు ముదిరి ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులు చేసుకునే పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఒక కాలగర్భంలో కలిసిపో తున్న పార్టీ అని, అవినీతి సొమ్ము పంపకాల విషయంలోనే

మిగతా 2లో



# మంత్రి కొండా సురేఖ కేసుపై మనోరంజన్ కోర్టుకు హాజరైన నాగార్జున, నాగచైతన్య

- మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా
- న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం నమోదు చేసిన తండ్రీకొడుకులు
- తమ ప్రతిష్టకు భంగం కలిగించారని నాగార్జున ఆరోపణ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగార్జున, ఆయన కుమారుడు నాగచైతన్య బుధవారం హైదరాబాద్‌లో ని నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖపై వారు దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో భాగంగా వారిద్దరూ న్యాయస్థానం ముందు తమ వాంగ్మూలాలను నమోదు చేశారు. మంత్రి కొండా సురేఖ గతంలో చేసిన కొన్ని

మిగతా 2లో

# కేసీఆర్‌కు పార్టీయే ముఖ్యం కూతురు కాదు

- కవిత సస్పెన్షన్‌ను సమర్థించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి
- కేసీఆర్‌కు కుటుంబం కన్నా పార్టీయే ముఖ్యమన్న మాజీ మంత్రి
- ప్రతి కుటుంబంలో గొడవలు సహజమని వ్యాఖ్య
- కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని మండిపాటు


2లో



# కాళేశ్వరం అవినీతి నుండి దృష్టి మరల్చేందుకు కవిత అంశం

- కవిత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తే ఏమిటని వ్యాఖ్య
- ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని ప్రశ్న
- కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్

2లో



# ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్‌కు కవిత రాజీనామా

- రేవంత్ కు హరీశ్ లొంగిపోయారన్న కవిత
- నాశనం చేయడమే హరీశ్ పని అని మండిపాటు
- కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీస్తున్నారని వ్యాఖ్య
- సంతోష్ రావు వల్ల బీఆర్ఎస్ కు చెడ్డ పేరు వచ్చిందన్న కవిత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కేసీఆర్ తనయ కవిత సంచలన ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తు న్నట్టు ఆమె ప్రకటించారు. హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆమె ఈ మేరకు తన నిర్ణయాన్ని వెలువరించా రు. తన రాజీనామా లేఖలను మీడియా ముఖంగా చూపించారు.

మిగతా 2లో



# నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు

- కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేసిన మాజీ అధికారి
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్
- సాక్షిగా పిలిచి నివేదికలో ఆరోపణలు చేశారని ఆవేదన
- పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)


కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవక తవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వా నికి సమర్పించిన నివేదికపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఈ నివేది కను నిలిపివేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టింది.

మిగతా 3లో



# కవితకు కేఏ పాల్ ఆఫర్

- ప్రజాశాంతి పార్టీలోకి రావాలని కేఏ పాల్ ఆఫర్
- బీజేపీ పంపిన బాణం కాదని రుజువు చేసుకో అని వ్యాఖ్య



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవితకు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆఫర్ ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలోకి కవితను ఆహ్వానించారు. కవితను పార్టీలోకి ఆహ్వాని స్తూ ఆయన ఓ వీడియోను విడుదల చేశారు.

మిగతా 2లో

# బీఆర్ఎస్ మహిళా నేతలు కవితను విమర్శిస్తే నష్టపోతారు

- కవిత ఎపిసోడ్ మొత్తం కేసీఆర్ కుటుంబం ఆడుతున్న డ్రామా అన్న సీతక్క
- కాళేశ్వరం అవినీతి నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ ఎత్తుగడ అని విమర్శ



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవ హారం మొత్తం ఒక పెద్ద కుటుంబ డ్రామా అని... కాళేశ్వరం ప్రా జెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నాటకాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్య లు చేశారు.

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు

(మొదటి పేజీ తరువాయి)



ఇళ్లు ఇవ్వలేదని ఆక్షేపించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూస్తున్నామని, సొంతిల్లు అనేది పేదవాడి జీవితకాల స్వప్నం అని సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా చాలా చైతన్యవంతమైనదని, తొలిదశ తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లా నుంచే మొదలైందని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఖమ్మం గడ్డ మీద ఎన్నో ఉద్యమాలు జరిగాయన్న సీఎం రెండుపడక గదులు ఇల్లు వస్తుందనే ఆశతో పేద ప్రజలు పదేళ్ల పాటు ఎదురుచూశారని చెప్పారు. పదేళ్లలో ఏ పేదవాడికి సొంతింటి కల నేరవేరలేదు, రెండుపడక గదుల ఇల్లు దక్కలేదని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితరులు ఉన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు సీఎం పట్టువస్త్రాలను అందజేశారు. అంతకుముందు బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్‌ను ఆవిష్కరించారు. "ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం. డబుల్ బెడ్ రూం ఉన్న గ్రామాల్లో మీరు ఓట్లు అడగాలి. ఒకవేళ ఏ నియోజకవర్గంలోనైనా డిపాజిట్లు వస్తే మమ్మల్నీ క్షమించండని కేసీఆర్ గారికి సవాల్ విసిరా. హనుమాన్ లేని గ్రామం ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం లేదు.

ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇస్తామని గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రకటించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిందని చెప్పారు. హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని పేర్కొన్నారు. గృహ, రెవెన్యూ శాఖను తన దగ్గర ఉంచుకునే అవకాశం ఉన్నా పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించినట్లు తెలిపారు. గృహ నిర్మాణశాఖను మంత్రి పొంగులేటి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఆయనను సీఎం ప్రశంసించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని, ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిదని సంతోషం వ్యక్తం చేశారు. పేదల కష్టాలు తమకు తెలుసుకాబట్టే పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు కొత్త రేషన్‌కార్డులు అంటే ఏంటో తెలియలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్‌కార్డులు, ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడిరచారు. మేము ఏ బియ్యం తింటున్నామో పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో రూ.లక్ష కోట్లు దోచుకున్నారని, అక్రమ సంపాదన వాళ్లకు ఏం సంతృప్తినిచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీని ప్రశ్నించారు. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు రావడం కుటుంబాల్లో చిచ్చుపెట్టిందని ఆయన అన్నారు. వాళ్లు, వాళ్లు కొట్లాడుకొని తమ మీదకు వస్తున్నారని, తమకు రేషన్‌కార్డులు, ఇళ్లు ఇచ్చే పని ఉందని, మీ కుటుంబ వివాదాల్లోకి మమ్మల్ని లాగకండని సీఎం సూచించారు. చచ్చిన పామును మళ్లీ తాను చంపాలా? మీ కుటుంబ పంచాయితీని పెద్ద మనిషి దగ్గరికి వెళ్లి పరిష్కరించుకోండని హితువు పలికారు. బీఆర్‌ఎస్ అనే కాలనాగును ప్రజలు బండరాయితో కొట్టి చంపారని తెలిపారు.

# మీ గొడవల్లోకి నన్ను లాగొద్దు

(మొదటి పేజీ తరువాయి)



ఆ పార్టీలో కుమ్ములాటలు జరుగుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. తనపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో బదులిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేములలో ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. హరీశ్ రావు, సంతోష్ రావుల వెనుక తాను ఉన్నానంటూ కవిత చేసిన ఆరోపణలను సీఎం ప్రస్తావించారు. "ప్రజలు తిరస్కరించిన వారి వెనుక నేను ఎందుకు ఉంటాను? నాకంత సమయం లేదు. మీ కుటుంబ గొడవల్లోకి మమ్మల్ని లాగకండి" అని ఆయన స్పష్టం చేశారు. తాను నాయకుడినని, తాను ముందు ఉంటానే కానీ వెనుక ఉండనని అన్నారు. గతంలో ఎంతోమందిని రాజకీయంగా అణచివేసి, అక్రమంగా జైళ్లకు పంపినవాళ్లే ఇప్పుడు కడుపులో కత్తులు పెట్టుకుని కొట్టుకుంటున్నారు. వాళ్లు చేసిన పాపం ఊరికే పోదు, కచ్చితంగా అనుభవించి తీరుతారు" అని రేవంత్ రెడ్డి అన్నారు. అవినీతి ద్వారా సంపాదించిన డబ్బును పంచుకోవడంలో తలెత్తిన విభేదాలే వారి మధ్య ఘర్షణలకు కారణమవుతున్నాయని ఆరోపించారు.



# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క జాతర

(మొదటి పేజీ తరువాయి)

పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మ వారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా..తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్‌లు రూపకల్పన చేయాలన్నారు. సమ్మక్క, సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్ధీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్ ప్లాన్‌లో మొత్తం రెండు ఫేజ్‌లుగా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు.



# మంత్రి కొండా సురేఖ కేసుపై మనోరంజన్ కోర్టుకు హాజరైన నాగార్జున, నాగచైతన్య

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలు తమ కుటుంబ ప్రతిష్ఠకు, పరువుకు నష్టం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ నాగార్జున కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా, నాగార్జునతో పాటు నాగచైతన్య కూడా తమ వాదనలను న్యాయమూర్తి ఎదుట రికార్డు చేయించారు. నాంపల్లిలోని మనోరంజన్ కోర్టులో ఈ విచారణ జరిగింది. ఇద్దరు ఒకేసారి కోర్టుకు రావడంతో అక్కడి ప్రాంగణంలో కాసేపు సందడి నెలకొంది. ఈ కేసు విచారణలో తండ్రీకొడుకులు తమ స్టేట్‌మెంట్లను న్యాయమూర్తికి సమర్పించడం కీలక పరిణామంగా భావిస్తున్నారు. నాగార్జున, నాగచైతన్య వాంగ్మూలాలను నమోదు చేసుకున్న న్యాయస్థానం ఈ కేసులో తదుపరి విచారణను చేపట్టనుంది.



## కాళేశ్వరం అవినీతి నుండి దృష్టి మరల్చేందుకు కవిత అంశం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్‌ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేయడంపై కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ స్పందించారు. ఆమె బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి కవిత అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల పంపిణీ, బర్రెల కొనుగోలు కుంభకోణాలపై సమగ్ర చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్‌ఏ, విజిలెన్స్ నివేదికలు వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం కాలయాపన చేసిందని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం, ఫోన్ ట్యాపింగ్ కేసును ఎందుకు అప్పగించడం లేదని ఆయన ప్రశ్నించారు.

# ఎమ్మెల్సీ పదవికి, బీఆర్‌ఎస్‌కు కవిత రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)



ఇదే సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావుపై ఆమె నిప్పులు చెరిగారు. హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లొంగిపోయారని ఆరోపించారు. రేవంత్, హరీశ్ ఇద్దరూ ఒకే విమానంలో ఢల్లీకి వెళ్లారని... ఆ ప్రయాణంలో రేవంత్ కాళ్లను హరీశ్ పట్టుకున్నారని చెప్పారు. ఆ ప్రయాణం తర్వాత హరీశ్ పూర్తిగా మారిపోయారని... రేవంత్ కు లొంగిపోయారని, ఆ తర్వాతే కుట్రలకు తెరలేచిందని తెలిపారు. నాశనం చేయడమే హరీశ్ రావు పని అని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీసి పార్టీని చేజిక్కించుకునే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. సంతోష్ రావు చేసిన పనుల వల్ల బీఆర్‌ఎస్‌కు చెడ్డ పేరు వచ్చిందని కవిత అన్నారు. కూరలో ఉప్పు, చెప్పులో రాయి వంటి వాడు సంతోష్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదని... బబుల్ షూటర్ అని విమర్శించారు. ఆయనే సమస్యను సృష్టించి, ఆ సమస్యను ఆయనే పరిష్కరించినట్టు బిల్డప్ ఇస్తారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కూడా ఎప్పుడూ కేసీఆర్, కేటీఆర్ లనే టార్గెట్ చేస్తారని... హరీశ్ రావును ఒక్క మాట కూడా అనరని అన్నారు. సంతోష్ రావు చేసిన పనుల వల్ల బీఆర్‌ఎస్‌కు చెడ్డ పేరు వచ్చిందని కవిత అన్నారు. కూరలో ఉప్పు, చెప్పులో రాయి వంటి వాడు సంతోష్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదని... బబుల్ షూటర్ అని విమర్శించారు. ఆయనే సమస్యను సృష్టించి, ఆ సమస్యను ఆయనే పరిష్కరించినట్టు బిల్డప్ ఇస్తారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కూడా ఎప్పుడూ కేసీఆర్, కేటీఆర్ లనే టార్గెట్ చేస్తారని... హరీశ్ రావును ఒక్క మాట కూడా అనరని అన్నారు.

# కేసీఆర్‌కు పార్టీయే ముఖ్యం కూతురు కాదు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు తన కుమార్తె, కుమారుడి కంటే పార్టీయే ముఖ్యమని, అందుకే పార్టీని ధిక్కరించిన ఎమ్మెల్సీ కవితపై వేటు వేయడం సరైన నిర్ణయమని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో కేసీఆర్ ఎంత కఠినంగా ఉంటారో ఈ చర్యతో మరోసారి స్పష్టమైందని ఆయన అభిప్రాయపడ్డారు. బోయిన్‌పల్లిలోని శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కవిత సస్పెన్షన్‌పై స్పందిస్తూ, "ప్రతి కుటుంబంలో గొడవలు రావడం సహజం. అలాగే దేశంలోని ప్రతి పార్టీలో ఇలాంటి సస్పెన్షన్లు జరుగుతుంటాయి. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల శ్రేయస్సే ముఖ్యం. తన కుటుంబ సభ్యుల కోసం ఆయన పార్టీని నాశనం చేసుకోలేరు" అని అన్నారు. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. కాళేశ్వరం అంశంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ డ్రామాలకు తెరలేపిందని మండిపడ్డారు. "ఈ విషయంలో సీబీఐ కాదు, ఎవరు వచ్చినా ఏమీ చేయలేరు. కేవలం సీబీఐ పేరు చెప్పి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూడటం సరికాదు. ఆయన లాంటి గొప్ప నాయకుడు తెలంగాణకు దొరకడం మన అదృష్టం" అని మల్లారెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్‌ఎస్ మహిళా నేతలు కవితను విమర్శిస్తే నష్టపోతారు

(మొదటి పేజీ తరువాయి)



కవిత తన కుటుంబ సభ్యులపై చేసిన ఆరోపణల వెనుక పెద్ద కుట్ర ఉందని, అవినీతి సొమ్ము పంపకాల్లో వచ్చిన తేడాల వల్లే వారి మధ్య గొడవలు
జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఈరోజు మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా సీతక్క ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కేసీఆర్, తన ఇంట్లోని నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించుకోలేని బలహీన స్థితిలో ఉన్నారా? అని సీతక్క ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతి బండారం బయటపడేసరికి, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు సృష్టించి అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అక్రమ సంపాదన, అవినీతి డబ్బు పంచుకోవడంలో వచ్చిన విభేదాలే ఈ డ్రామాకు కారణమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ములుగులో తన ఓటమి విషయాన్ని కూడా సీతక్క ప్రస్తావించారు. "సంతోష్ రావుకు బినామీ అయిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వేల కోట్లు సంపాదించారని కవితే స్వయంగా ఆరోపించారు. అదే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గత ఎన్నికల్లో ములుగులో నన్ను ఓడిరచడానికి వందల కోట్లు ఖర్చు పెట్టాడు. కవిత చేసిన ఈ బినామీ ఆస్తుల ఆరోపణలపై బీఆర్‌ఎస్ ఎందుకు స్పందించడం లేదు?" అని ఆమె నిలదీశారు. అలాగే, కేటీఆర్ ప్రోత్సాహం లేకుండా కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సాధ్యమేనా? అని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్న కవిత... ఇప్పుడు హరీశ్ రావు, సంతోష్క రావులను టార్గెట్ చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ విషయంలో బీఆర్‌ఎస్ మహిళా నేతలు అప్రమత్తంగా ఉండాలని సీతక్క హితవు పలికారు. "రేపు కేసీఆర్ కుటుంబం మొత్తం మళ్లీ ఒక్కటవుతుంది. అనవసరంగా కేసీఆర్, కేటీఆర్ దృష్టిలో పడాలని కవితను విమర్శిస్తే మీకే నష్టం. అలా నోరు జారిన మహిళా నాయకులు కచ్చితంగా నష్టపోతారు" అని ఆమె హెచ్చరించారు.

# కవితకు కేఏ పాల్ ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

"కేసీఆర్ కూతురు కవితను బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. బీసీల కోసం పోరాడుతానని కవిత చెబుతోంది. కవిత... నిజంగా నీవు బీసీల కోసం పోరాడాలంటే... ఇప్పుడు బీసీల కోసం ఉన్న ఏకైక పార్టీ ప్రజాశాంతి పార్టీ. ప్రజాశాంతి పార్టీతో చేయి కలుపు, నువ్వు బీజేపీ పంపిన బాణం కాదని రుజువు చేసుకో. బీజేపీ బ్రాహ్మణుల పార్టీ. కాంగ్రెస్ రెడ్ల పార్టీ. దొరసానివైన నిన్ను ప్రజలు నమ్మాలంటే... గద్దరన్న చేరిన పార్టీ ప్రజాశాంతి పార్టీలో చేరు. ప్రజాశాంతి పార్టీలోకి రా. జూబ్లీహిల్స్ లో పోరాడుదాం... రుజువు చేసుకుందాం... అందరి మనసులు గెలుచుకుందాం" అంటూ కవితను కేఏ పాల్ ఆహ్వానించారు.





# నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా నివేదికపై తక్షణమే స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఎస్కే జోషి, ఘోష్ కమిషన్ నివేదిక తన హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని ఆయన కోరగా, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ''అసలు కమిషన్ నివేదిక మీకు ఎలా చేరింది?'' అని న్యాయస్థానం పిటిషనర్‌ను ప్రశ్నించింది. వాదనలు విన్న అనంతరం, నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం, ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్కే జోషిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.



## బాలాపూర్ గణేష్ దర్శనంతో కదిలిన ఉన్నతాధికారులు!

- సీపీ సీవీ ఆనంద్,
- కలెక్టర్ హరిచందన,
- రాచకొండ సీపీ సుదీర్ బాబు తదితరులు.
- నిమజ్జన మార్గం పరిశీలన – భక్తుల భద్రతకు ప్రత్యేక ఆదేశాలు

మేడ్చల్ మల్కాజ్గిరి, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)

బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న వేళ, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ హరిచందన, రాచకొండ సీపీ సుదీర్ బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తదితరులు బాలాపూర్ గణేషుడిని దర్శించుకున్నారు.

నిమజ్జనం మార్గాన్ని స్వయంగా పరిశీలించిన అధికారులు:నిమజ్జనం జరగనున్న మార్గాన్ని ప్రత్యేక బస్సులో పర్యటిస్తూ అధికారులు ప్రతి మూల మలుపును స్వయంగా పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీ, భక్తుల రాకపోకల సౌకర్యం, అత్యవసర సేవల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.భక్తుల భద్రతపై ప్రత్యేక ఆదేశాలు:నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అవసరమైన చోట అదనపు సిబ్బంది, వైద్య సహాయ కేంద్రాలు, ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఘన సత్కారం చేసిన మండప నిర్వాహకులు:బాలాపూర్ మండప నిర్వాహకులు ఉన్నతాధికారులను ఘనంగా సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భనతో ఉత్సవాల వైభవం మరింత పెరిగింది.



## రైతు గోడు ఢిల్లీలో బలంగా వినిపించిన మంత్రి తుమ్మల!

సత్తుపల్లి, సెప్టెంబర్ 03(తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ రైతుల సమస్యలు కేంద్రానికి చేరేలా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలో గట్టిగా స్వరం వినిపించారు. రాష్ట్ర రైతుల ఆవేదనను వివరించేందుకు ఆయన కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ప్రత్యేకంగా కలిశారు. రైతు ప్రయోజనాల కోసం తుమ్మల ఉంచిన విజ్ఞప్తులు కీలకమై, తక్షణమే అమలు కావాల్సినవిగా వర్గాలు భావిస్తున్నాయి.

మంత్రి తుమ్మల ప్రధానంగా నాలుగు కీలక అంశాలపై దృష్టిసారించారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు ఇరవై ఐదు వేలు కనీస మద్దతు ధర ఇవ్వాలని, దిగుమతి సుంకాన్ని నలభై నాలుగు శాతం పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో పేద రైతులకు ఊరటనిచ్చేలా నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్ ధాన్య కృషి యోజనలో చేర్చాలని కోరారు.

రైతు భారం తగ్గించేందుకు వ్యవసాయ యంత్రాలు, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై అమలవుతున్న పన్నెండు శాతం జిఎస్టీని ఎత్తివేయాలని తుమ్మల గట్టిగా ప్రస్తావించారు. అలాగే పాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి, యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

రైతు సమస్యల పరిష్కారం కోసం తుమ్మల చూపిన కఠిన వైఖరి రైతాంగానికి ఊరట కలిగించే అంశమని వ్యవసాయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ డిమాండ్లు నెరవేరితే తెలంగాణ రైతులకు గణనీయమైన ఉపశమనం లభించడంతో పాటు పంటల ఉత్పాదకత పెరిగి వ్యవసాయ రంగం మరింత బలపడుతుందని అంచనా వేస్తున్నారు.





# కుడి కాల్వ ప్రారంభించిన కడియం

### అసాధ్యాన్ని అనుకున్నది సుసాధ్యం అయినందుకు సంతోషం
### 29 కోట్లతో గండి రామారం కుడి కాలువ ప్రారంభం – 5,600 ఎకరాలకు సాగునీరు

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని గండి రామవరం (మల్లన్న గండి) గుడి కాలువను బుధవారం రోజున ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.

ఒకప్పుడు రాష్ట్రంలోనే అత్యంత కరువు ప్రాంతంగా ఉన్న జనగామ జిల్లా నేడు వరి ధాన్యం ఉత్పత్తిలో ముందంజలో ఉంది. ఈ మార్పుకు కారణం దేవాదుల ఎత్తిపోతల పథకమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.

గండి రామారం (మల్లన్నగండి) రిజర్వాయర్ నుండి రూ.29 కోట్లతో నిర్మించిన కుడి కాలువను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేశారు.

**ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ**

రైతుల సంక్షేమం కోసం ఇంత భారీ ఎత్తున నీటిని విడుదల చేయడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఇది కేవలం ప్రాజెక్ట్ నుండి నీరు రావడమే కాదు... వందలాది కుటుంబాలకు కొత్త జీవం పోసే అభివృద్ధి అని అన్నారు.

స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి కోసం కడియం శ్రీహరి తరచూ ముఖ్యమంత్రిని కలుస్తారని, రేవంత్ రెడ్డి కూడా పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గ అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు కేటాయించబడ్డాయని, 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజ్, రహదారులు, రెసిడెన్షియల్ స్కూల్ వంటి పలు ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయని వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యమని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ...


"గుట్టల మీదుగా కూడా కాలువలు తీయవచ్చని, గోదావరి జలాలను పంట పొలాలకు మళ్లించవచ్చని ఈ కాలువ నిరూపించింది" అని అన్నారు. 29 కోట్లతో నిర్మించిన కాలువ ద్వారా 5,600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు.

2003లో దేవాదుల ప్రాజెక్ట్ ప్రారంభం

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎండిన భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ మొదలుపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పట్లో విమర్శలు ఎదురైనా నేడు గోదావరి జలాలు పొలాల్లో పారుతుండటం విమర్శకులకు జ్ఞానోదయం కలిగించిందని వ్యాఖ్యానించారు.

**1015 కోట్లకు ప్యాకేజీ 6 పనులకు ఆమోదం**

దేవాదుల 3వ దశలో 6 ప్యాకేజీల పనుల ద్వారా నాలుగు నియోజకవర్గాలలో 78 వేల ఎకరాలకు నీరు అందుతుందని, ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆమోదించి రూ.1015 కోట్ల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఏడాదిలోపు పనులు పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

**1000 కోట్ల నిధులు**

ఏడాదిన్నర కాలంలో స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికి 1000 కోట్ల నిధులు తెచ్చిన విషయాన్ని వెల్లడించారు. ఘనపూర్ నుండి నవాబ్‌పేట్ వరకు ప్రధాన కాలువ, ఉపకాలువలకు సీసీ లైనింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గండి రామారం నుండి చిల్పూర్, వేలేరు మండలాలకు నీరు అందించేందుకు లిఫ్ట్ పనులు మూడు నెలల్లో పూర్తవుతాయని అన్నారు. గండి రామారం ఎడమ కాలువ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు.

"నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందించి



చూపిస్తాను" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**చివరి శ్వాస వరకు కృషి**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, తన చివరి శ్వాస వరకు అభివృద్ధి కోసం కృషి చేస్తానని శ్రీహరి తెలిపారు. 15 సంవత్సరాలు అధికారంలో ఉన్నవారు చేసిందేమిటని ప్రశ్నించారు. ప్రజల కోసం రాజకీయాలు సేవకోసమే చేయాలన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న అనురాగానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ టెంపుల్ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రెడ్డి, బెల్లీదే వెంకన్న,పీఏసీఎస్ చైర్మన్లు, నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అందకనా అవగాహన లోపమా?

## రైతులకు అందని ఎరువులు – ఆందోళనలో పడ్డ కౌలు రైతులు

- "ఎరువుల కోసం రైతుల బిక్కుబిక్కి – పాలకుల నిర్లక్ష్యం మళ్లీ బహిర్గతం"
- "ఉదయం వరుస – సాయంత్రం నిరాశ... రైతన్నల దుర్దశ"
- "నాటు వేసిన రైతులకు యూరియా లేక గోడు – ప్రభుత్వ హామీలు మాటలకే పరిమితం"
- "పంటలకే ప్రాణం ఇచ్చిన రైతన్న – ఎరువుల కోసం క్యూలో తల్లడిల్లుతున్న దుస్థితి"
- ."ఎరువుల కోసం ఎగబడే రైతులు – 'మాకు వాగ్దానాలు కాదు, సంచులు కావాలి' ఆవేదన

స్టేషన్ ఘనపూర్ సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)

మరోసారి రైతులు ఎరువుల కొరకు రోడ్లు ఎక్కారు జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో ఎరువుల కొరకు ఎగబడుతున్న రైతులు పట్టించుకోని పాలకులు వరి నాట్లు జోరందుకున్న ఈ కాలంలో రైతులకు అత్యవసరమైన యూరియా ఎరువుల సరఫరా లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఉదయాన్నే డిపోల వద్దకు చేరుకుని గంటల తరబడి వరుసలో నిలబడి కాపులు కాచే రైతులు చివరికి నిరాశతో తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి.

"ఉదయం నుంచే నిలబడితే సాయంత్రం దాకా ఒక్క సంచి కూడా దొరకడం లేదు. కష్టపడి నాట్లు వేశాం, కానీ ఎరువులు లేక పంటలు పాడైపోతాయేమోనని భయపడుతున్నాం" అంటూ రైతులు వాపోతున్నారు.

పాలకులు మాత్రం "ఎరువులు వస్తున్నాయి, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని చెబుతున్నా, నేలమీద పరిస్థితి



పూర్తిగా భిన్నంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల వేదన విని ఎవరూ స్పందించకపోవడంతో, డిపోల వద్ద ప్రతి రోజు ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి.

"మేము పొలాల్లో కష్టపడతాం, కానీ ఎరువుల కోసం క్యూల్లోనే పంటల మాదిరి ఎగబడిపోతున్నాం. ఎరువులు వస్తాయంటున్నారు, కానీ మా చేతికి మాత్రం రావడం లేదు" అంటూ రైతులు కఠినంగా ప్రశ్నిస్తున్నారు.

రైతుల ఈ ఆవేదనను ప్రభుత్వం వెంటనే సీరియస్‌గా తీసుకుని సరిపడా ఎరువులు అందించకపోతే, పంటలే కాకుండా రైతుల సహనం కూడా చెల్లాచెదరైపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలి తెలంగాణ రైతు సంఘం డిమాండ్!

- యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు, వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపు.

సత్తుపల్లి, సెప్టెంబర్ 03 (తెలంగాణ ముచ్చట్లు):

సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్ వద్ద గల తెలంగాణ ఆగ్రోస్ ఎరువుల దుకాణం ముందు, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా నాయకుడు రావుల రాజబాబు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కావాలనే యూరియాపై సబ్సిడీ ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందని భావించి, రాష్ట్రాలకు తగిన కోటా ఇవ్వడం లేదని విమర్శించారు. ఫలితంగా యూరియా కొరత ఏర్పడి, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పంట చిరుపొట్ట దశలో యూరియా, పొటాష్ కలిపి వేస్తేనే




మంచి దిగుబడి వస్తుందని, కానీ యూరియా కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులు యూరియా కోసం సొసైటీల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. వంద బస్తాలు వస్తే, కనీసం ఐదు వందల మంది రైతులు క్యూలో నిలబడాల్సి వస్తోందని, ఇది రైతుల కష్టాలను మరింత పెంచుతోందని పేర్కొన్నారు. ప్రతి రైతుకు సరిపడా యూరియా అందుబాటులోకి తేవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని రావుల రాజబాబు డిమాండ్ చేశారు.

అలాగే రైతుల సంక్షేమం కోసం, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కూడా కోరారు.

ఈ ధర్నాలో రైతు సంఘం నాయకులు మోరంపూడి పాండురంగారావు, మండల అధ్యక్షులు మొరంపూడి వెంకట్రావు, జిల్లా నాయకులు మొరంపూడి వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు సర్వేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు పాకల పాటి ఝాన్సీ, చల్లపల్లి వెంకటేశ్వరరావు, శ్రీహరి, కోటయ్య, రాము, భాస్కర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# విగ్నేశ్వరుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

◆ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

చిల్కానగర్, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)

చిల్కానగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్స వాల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం మరియు చి ల్కానగర్, ఉప్పల్ డివిజన్లలో ఏర్పాటు చేసిన గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, "విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడు ఉప్పల్ నియోజ కవర్గ ప్రజలందరిపై కరుణ చూపాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసం తోషాలతో వర్ధిల్లాలని" ఆశీర్వచనా లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు, ఈఈ హరిలాల్, డిఈ వెన్నెల గౌడ్, ఏఈలు, జిహెచ్ఎంసి సిబ్బంది, కాంట్రాక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బుద్ధం శ్రీనివాస్, యాదవ్, శ్యామ్, బాలు, బంటి, వినాయక మండప నిర్వా హకులు, అసోసియేషన్ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం బరిలోకి

◆ ప్రజా సమస్యల పరిష్కారమే అసలు ఎజెండా.

సత్తుపల్లి, సెప్టెంబర్ 03(తెలంగాణ ముచ్చట్లు):

ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరి ధిలోని మర్లపాడు గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం బరిలోకి దిగనుందని మండల కమిటీ సభ్యుడు మల్లూరు చంద్రశేఖర్ ప్రకటిం చారు.

బుధవారం మర్లపాడు గ్రామంలో కావూరి భగత్ సింగ్ అధ్యక్షతన జరిగిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కా రమే తమ ప్రధాన లక్ష్యమని, ఎన్నికలలో గెలుపోటములు పెద్ద విషయంకాదని మల్లూరు చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

ఈ నెల 10 నుంచి 17 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను అన్ని ప్రజాసం ఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చాలని, సీతారం ఏచూరి వర్ధంతి సభను కూడా ప్రత్యేకంగా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గ్రామశాఖ కార్యద ర్శి డంకర శ్రీను, సాధు శరత్ బాబు, బొందల యాకోబు, మల్లూరు వెంకటే శ్వరి తదితరులు పాల్గొన్నారు.



# కళ ప్రజల కోసం – 15న పెనుబల్లి మహాసభ విజయవంతం చేయండి

◆ ప్రజానాట్యమండలి డివిజన్ అధ్యక్షుడు కండే సత్యం పిలుప

సత్తుపల్లి, సెప్టెంబర్ 03 (తెలంగాణ ముచ్చట్లు):

పెనుబల్లి మండలంలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో కళాకారుల సమావేశం మర్రి రజిని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు కండే సత్యం మా ట్లాడుతూ కళ కళ కోసం కాదు, ప్రజల కోసం అన్న నినాదాన్ని మనసారా ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చా రు. కళాకారుల గుర్తింపు కార్డులు, పింఛన్లు, ప్రాథమిక హక్కుల సాధన కోసం మనం ఒకే తాటిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 15న పెనుబల్లి మండల ప్రజానాట్యమండలి మహాసభను ఘనవిజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం సాధనలో కళాకారులు పోషించిన పాత్ర చరిత్రాత్మకమని గుర్తుచేశారు. ప్రజల్లో ఎప్పటికీ సజీవంగా విరా జిల్లేది జానపదమని, అటువంటి ప్రజాకళలను నిలబెట్టుకోవడం సమా జానికి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

డివిజన్ కార్యదర్శి సనందన్ రావు మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న జానపద కళాకారుల వారసత్వం క్రమంగా క్షీణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది కళాకారులు పేద రికంలో మగ్గిపోతున్నారని, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కళాకారుల హక్కుల కోసం ప్రశ్నిం చడం మన హక్కు, ప్రజల్లో చైతన్యం నింపడం మన బాధ్యత అన్నారు. భవి ష్యత్ తరాలకు మన అమూల్యమైన జానపద కళాసంపదను అందించా ల్సిన అవసరం ఉందని ఆయన పిలుపు నిచ్చారు.

ఈనెల 15న కొత్తగూడెం రోడ్డులో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఖాళీ స్థలంలో నిర్వహించనున్న మహాసభ కు కళాకారులు, మేధావులు అందరూ సహకరించి విజయవంతం చేయాలని ప్రజానాట్యమండలి నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్, మండల బాధ్యులు పరిగడుపు రాములు, బల్లి అబ్రహం, కృష్ణవేణి, యశోద తదితరు లు పాల్గొన్నారు.

# నాచారం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గణనాథుని దర్శనం

నాచారం, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాచారం డివిజన్‌లోని గణేష్ మండపాలను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ప్రతి మండపంలో భక్తులు ఘనంగా అలంకరించిన గణనాథుని విగ్ర హాలను ఎమ్మెల్యే దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాఘవేం ద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో గణపతిని దర్శించారు. అదేవిధంగా ఎర్రకుంటలోని చైతన్య యూత్ క్లబ్ నిర్వహించిన వినాయక మండపం, అన్నపూర్ణ కాలనీ పార్కులోని గణనాథుని విగ్రహం, న్యూ రాఘవేంద్ర నగర్‌లోని వి ఘ్నేశ్వరుని ప్రతిష్టల వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తి, ఐకమత్యం పెంపొందించడానికి దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసో సియేషన్లకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. మండప నిర్వాహకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.





# ఉత్తరప్రదేశ్ మంత్రి కపిల్ దేవ్ అగర్వాల్‌కు ఘన సన్మానం

◆ ఉప్పల శ్రీనివాస్ గుప్త, పబ్బ శేఖర్ నేతృత్వంలో ఆర్య వైశ్యుల ఐక్య సంకల్పం

కాప్రా, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు):

ఉత్తరప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి మరియు వృత్తి విద్యాశాఖ మంత్రి, ఐవిఎఫ్ సెంట్రల్ కమిటీ అడ్వైజర్ కపిల్ దేవ్ అగర్వాల్ ను టీపీసీసీ ప్రధాన కార్యద ర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్య క్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ శేఖర్ గుప్త ఘనంగా సన్మానించారు.

శాలువాతో సత్కరించిన అనంతరం, దేశవ్యాప్తంగా ఆర్య వైశ్యుల అభివృద్ధి కోసం అమలు చేయాల్సిన కార్యాచరణ పై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భం గా మంత్రి కపిల్ దేవ్ అగర్వాల్ మాట్లా డుతూ, "ఆర్య వైశ్యులు ఐక్యంగా, తమ హక్కుల కోసం నిరంతరం పోరాడాలి. రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి" అని పిలుపునిచ్చారు.

ఉప్పల శ్రీనివాస్ గుప్త, పబ్బ శేఖర్ మాట్లాడుతూ, ఆర్య వైశ్యుల హక్కుల కోసం అన్ని విధాలా అండగా నిలు స్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్య వైశ్యులు విస్తృతంగా పోటీ చేసి తమ సత్తా చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సమాజ నాయకులు మరియు పలువురు ప్రము ఖులు పాల్గొన్నారు.

# ముప్పు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యనగర్ కాలనీ అసోసియేషన్

నాగారం, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు):

నాగారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు హెచ్ఎమ్‌టీ సూర్యనగర్ కాలనీ నూతనంగా ఏర్పడిన కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షుడు రోడ్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు ముప్పు శ్రీనివాస్ రెడ్డిను మర్యాదపూర్వ కంగా కలిసినారు.ఈ సందర్భంగా కాలనీ సమస్యలు, అభివృద్ధి పనుల అవసరంపై చర్చ జరిగింది. ముఖ్యంగా కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ, వీధిదీపాలు, శుభ్రతా సదుపా యాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరారు. కాలనీ అభివృద్ధికి తగిన నిధులు కే టాయించాలని, అధికారులతో సమన్వయం చేసి సమస్యలు త్వరగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించేందుకు తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ము న్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తె లిపారు.ఈ సమావేశంలో నాగారం మున్సిప ల్ టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కోట రామి నాయుడు, జాయింట్ సెక్రటరీ పిట్టల రాజు, షేక్ గౌస్తో పాటు కాలనీ అసో సియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# పత్తి దిగుమతి సుంకాల రద్దు నిర్ణయానికి వ్యతిరేకంగా జీవో కాపీల దహనం!

దమ్మపేట, సెప్టెంబర్ 03(తెలంగాణ ముచ్చట్లు):

పత్తి దిగుమతి సుంకాలను రద్దు చేయాల న్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపు మేరకు దమ్మపేటలో జీవో కాపీలను దహనం చేశారు.

ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూ డి రాము, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు దొడ్డ లక్ష్మీనారాయణ, రాష్ట్ర రైతు సంఘం నాయకుడు సుంకిపాక ధర్మ మాట్లా డుతూ పత్తికి సి2 ప్లస్ 50 శాతం ఆధారంగా క్వింటాకు రూ.10,075 ఎంఎస్‌పి ప్రకటిం చాలని, రైతు ఆత్మహత్యల కేసుల్లో కుటుంబా లకు రూ.25 లక్షల పరిహారం అందించాల ని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్‌టిఏ)ను రద్దు చేయాలని, ముడి పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేసే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.






రైతు గ్రామాల్లో బహిరంగ సభలు నిర్వహిం చి ఎంఎస్‌పి తీర్మానాలను గ్రామసభల్లో ఆమోదించాల్సిన అవసరాన్ని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఆందోళనలకు, ఎంపీల కా ర్యాలయాల ముట్టడికి సిద్ధమవుతున్నామని తెలిపారు. 1991 నుండి అమలు అవుతున్న నవఉదారవాద విధానాలే రైతుల ఆత్మహత్య లకు కారణమని, ఇప్పటి వరకు 4.5 లక్షల మంది రైతులు ప్రాణాలు తీసుకున్నారని వక్తలు ఆరోపించారు. మోడీ ప్రభుత్వంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కానీ రుణమాఫీకి ఏ పథకం అమలు చేయలేదని, కార్పొరేట్ రుణాలను మాత్రం రూ.16.11 లక్షల కోట్ల మేర మాఫీ చేశారని తీవ్రంగా విమర్శిం చారు.

2025 మార్చిఏప్రిల్ నెలల్లో మహారాష్ట్రలోనే 479 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నా రని, 2014 నుండి ఇప్పటి వరకు నష్టపరిహా రం రూ.25 లక్షలకు పెంచాలని ఎస్‌కెఎం డిమాండ్ చేసింది.

రాబోయే సెప్టెంబర్ 10న కొత్తగూడెం లో జరగబోయే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మోరంపూడి శ్రీనివాసరావు, కురసం ముత్యాలరావు, కేసరి వెంకటేష్, మురహరి రఘు, గంగాధర నాగమణి, జుంజునూరి ముక్తేశ్వరి, జుంజునూరి నాగరాజు, రావుల శోభన్, బాబు, నక్క నాగమణి, ఎస్కే జానీబీ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆరోగ్యానికి క్రీడలు వంతెన: కాప్రా కందిగూడలో షటిల్ కోర్టు ఆవిష్కరణ

◆ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
◆ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి దోహదం: మంత్రి
◆ కాప్రా కందిగూడలో ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకాడమీ ఘనంగా ప్రారంభం

కాప్రా, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు):








క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢ త్వానికి కీలకపాత్ర పోషిస్తాయని రాష్ట్ర ఆరో గ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. కాప్రా సర్కిల్ కందిగూడలో ఏర్పాటు చేసిన ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకా డమీను ఆయన బుధవారం ఘనంగా ప్రారం భించా రు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అకాడమీ చైర్మన్ మాధవి, పీవీఎస్ఎస్ఎన్. మూర్తి తదితరులతో కలిసి జ్యోతి వెలిగించి అకాడమీని ప్రారంభించారు.

క్రీడల ప్రాధాన్యం:ఈ సందర్భంగా మాట్లా డిన మంత్రి దామోదర్ రాజనర్సింహ మా ట్లాడుతూ, క్రీడలు మానవ జీవితంలో చాలా ముఖ్యమైనవి. క్రీడల లేమి వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల చిన్నా రుల నుండి పెద్దల వరకు ప్రతిఒక్కరూ రోజూ కనీసం ఒక గంట సమయం ఫిజికల్ ఆక్టివి టీలకు కేటాయించాలి. ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి క్రీడలు అనివార్యం," అన్నారు. అలాగే క్రీడలను ప్రోత్సహించడంలో ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఆధునిక సదుపాయాలు కలిగిన క్రీడా కేంద్రాలు అవ సరమని తెలిపారు.

ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకాడమీ స్థాపన కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, "ఇక్కడ మరెందరో విద్యార్థులు ప్రోత్సాహంతో బ్యా డ్మింటన్ నేర్చుకోవాలి" అని ఆకాంక్షించారు.

ప్రత్యేక ఆకర్షణ:

ప్రారంభోత్సవ అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి షటిల్ రాకెట్ పట్టుకొని కాసేపు బ్యాడ్మింటన్ ఆడి అందరిని ఆకట్టుకున్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి, మరాఠి రవీందర్‌రావు, ఇంద్రయ్య మురళి పంతులు తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో వినాయకుడికి 51 లక్షల 600 రూపాయల అద్భుత అలంకరణ!

**సత్తుపల్లి, సెప్టెంబర్ 03 (తెలంగాణ ముచ్చట్లు):**

సత్తుపల్లి పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం వినాయకుని ఇష్టదినం కావడంతో ఎనిమిదవ రోజు సందర్భంగా కోదండరామ ఆలయంలో వాసవి క్లబ్ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని లక్ష్మీ గణపతి అలంకరణతో దివ్యరూపంలో ముస్తాబు చేశారు. ప్రత్యేకంగా 51 లక్షల 600 రూపాయల వ్యయంతో చేసిన ఈ అద్భుత అలంకరణ భక్తుల హృదయాలను దోచుకుంది. వినాయకుని దివ్యరూపాన్ని దర్శించేందుకు ఉదయం నుంచే భక్తజనం ఆలయానికి పోటెత్తి ప్రాంగణం కిక్కిరిసిపోయింది. స్వామి రూపాన్ని తిలకించిన ప్రతి ఒక్కరూ భక్తి పరవశంలో మునిగి తేలగా, ఈ వైభవోపేత అలంకరణ సత్తుపల్లి గణపతి ఉత్సవాలకు మరింత శోభను తెచ్చి పెట్టింది.



# అన్నపూర్ణ సొసైటీ సమస్యలతో అల్లాడి పోతున్న ప్రజలు ఓటు బహిష్కరణ హెచ్చరిక

- **మౌలిక వసతుల లేమితో విసిగిపోయిన కాలనీవాసులు అధికారులు స్పందించకపోతే భారీ ఆందోళన**

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు):**

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని గౌతమ్‌నగర్ డివిజన్‌లో ఉన్న అన్నపూర్ణ సొసైటీ ప్రజలు పదేళ్లుగా మౌలిక వసతుల కోసం పోరాడుతున్నారు. వరుస వర్షాల కారణంగా ఇళ్లలోకి నీరు చొరబడటం, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల బీభత్సం, చీకటి వీధులు, డ్రగ్స్ మాఫియా పెరుగుదలతో విసిగిపోయిన కాలనీ వాసులు ఇక ఓటు బహిష్కరణకు సిద్ధమయ్యారు.వరదలతో ఇళ్లలోనే తిప్పలు :వర్షం పడిన ప్రతిసారి కాలనీ రహదారులు చెత్త నీటితో మునిగి పోతున్నాయి. వర్షపు నీటి పైపులు డ్రైనేజీ లైన్‌లకు కలపడం వల్ల ప్రతిసారీ చెత్త నీరు ఇళ్లలోకి చేరిపోతోందని ప్రజలు వాపోయారు. "పిల్లలతో ఇళ్లలో తిప్పలు పడుతున్నాం, ఎవరూ పట్టించుకోవడం లేదు" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.డ్రగ్స్ మాఫియా అల్లకల్లోలం :అన్నపూర్ణ సొసైటీలో డ్రగ్స్ మత్తులో అల్లరి మూకలు తిరుగుతుండటంతో ప్రజలు భయంతో జీవిస్తున్నారు. "పోలీసులు కూడా ఈ దిశగా కనీస శ్రద్ధ చూపడం లేదు" అని అసోసియేషన్ నాయకులు విమర్శించారు.నగరానికి నడిబొడ్డున ఉన్నా నిర్లక్ష్యం:సిటీకి నడిబొడ్డున, మూడు నియోజకవర్గాల సరిహద్దులో ఉన్నప్పటికీ అన్నపూర్ణ సొసైటీ అభివృద్ధికి దూరంగా ఉందని వెల్ఫేర్ అసోసియేషన్ నేత రమణా రెడ్డి మండిపడ్డారు. "అధికారులు, ప్రజా ప్రతినిధు లు కాలనీకి పట్టించుకోవడమే లేదు. ప్రజలు మానవులమే, ఓటు హక్కు ఉంది. మమ్మల్ని ఇలా నిర్లక్ష్యం చేయొద్దు" అని ఆయన అన్నారు.3000 ఓట్లతో ఓటు బహిష్కరణ సిద్ధం:సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే ఎన్నికల్లో కాలనీకి చెందిన 3000 మంది ఓటర్లు ఓటు బహిష్కరించేందుకు సిద్ధమవుతున్నారని నాయకులు హెచ్చరించారు. "ఇకపై మౌనంగా కూర్చోము. పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో జగన్మోహన్రావు, పి. కిషన్, లక్ష్మణ్, దేవేందర్, సుగుదేవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టకాలంలో కార్మిక నేతకు హమాలీల అండ!

- **నిత్యావసరాలు అందజేత.**

**వేంసూరు, సెప్టెంబర్ 03, (తెలంగాణ ముచ్చట్లు):**

ఎల్లప్పుడూ కార్మిక సమస్యలపై పోరాటం చేసే సీఐటీయూ వేంసూరు మండల కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ కుటుంబానికి హమాలీలు అండగా నిలిచారు.

ఇటీవల చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఎడమ కాలుకు ఫ్రాక్చర్ కావడంతో సర్జరీ చేయించాల్సి వచ్చింది. కొద్ది రోజుల క్రితం తండ్రి వెంకట సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందడంతో అప్పులు చేసి పితృకార్యాలు నిర్వహించారు. ఈ పరిణామాల కారణంగా కుటుంబ పోషణ భారంగా మారింది.

ఈ విషయాన్ని తెలుసుకున్న మర్లపాడు గ్రామ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు మాకు మీరు - మీకు మేమున్నాం అన్న భరోసా ఇస్తూ ముందుకు వచ్చారు. బుధవారం రాత్రి మూడు వేల రూపాయల విలువ చేసే నిత్యావసరాలు, 25 కేజీల బియ్యం బస్తా అందజేశారు.

ఈ కార్యక్రమంలో పర్సా అప్పారావు, గజ్జెల్లి సత్యనారాయణ, ఈడా రామారావు, కనమాల జోజి, నాగరాజు, పూరేటి నాగేశ్వరరావు, దారా వీరయ్య, నడ్డి ప్రసాద్, పూరేటి శ్రీను, ముత్తయ్య, వేము రమేష్, రాంబాబు, దిలీప్, గోపి, సాయి, యామవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లి చెరువువద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల ను సమీక్షించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్త

**నాగారం, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)**





గణేష్ నవరాత్రుల సందర్భంగా భారీ సంఖ్యలో విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో నాగారం మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి / అదనపు కలెక్టర్ రాధికా గుప్త రాంపల్లి చెరువును సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను సమీక్షించారు.రాబోయే మూడు రోజుల్లో విగ్రహాల నిమజ్జనం కోసం మున్సిపల్ అధికారులు,పోలీసు శాఖ, ట్రాఫిక్ నియంత్రణ విభాగం సమన్వయంతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశామని ఆమె వెల్లడించారు. నిమజ్జనం కోసం ప్రత్యేక మార్గాలు,రవాణా సౌకర్యాలు, భద్రతా చర్యలు అమలు చేయాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రతకు ప్రత్యేక చర్యలు నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు చెరువు వద్ద లైటింగ్ సౌకర్యాలు, సీసీ కెమెరాలు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో రహదారి రవాణా సౌకర్యం కోసం ప్రత్యేకంగా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు.పాల్గొన్న అధికారులుఈ సందర్శనలో మున్సిపాలిటీ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఆర్‌ఓ బి. నాగేశ్వర్ రావు, డిప్యూటీ ఇంజనీర్ టి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు. అధికారులతో ఏర్పాట్లను పరిశీలించి, విభాగాల వారీగా బాధ్యతలు కేటాయించారు.రాధికా గుప్త మాట్లాడుతూ, "ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా గణేష్ నిమజ్జనం జరుపుకునేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి" అని అన్నారు.





# గణనాథుడి ఆలయంలో పూజా కార్యక్రమం, వీణ వాయిద్య ప్రదర్శన

**నాగారం, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు):**

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోపి కృష్ణ గుడిలో గణపతి పూజా మహోత్సవం ఘనంగా జరిగింది. భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక వాతావరణాన్ని అలరించిన వీణ వాయిద్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. అలాగే రవీందర్ రెడ్డి, విజయ్తో పాటు గుడి కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం స్వీకరించారు.గోపికృష్ణ గుడి అభివృద్ధి కార్యక్రమాలు, ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని అతిథులు ప్రశంసించారు. సాంప్రదాయ వాద్యమైన వీణతో ఆలయ వాతావరణం మరింత భక్తి ప్రేరణతో నిండిపోయింది.



# రాంపల్లిలో గణేశ్ ఉత్సవాలు వైభవంగా ప్రముఖుల సందడి, ఘన సన్మానాలు

- **డా. సృజన, డా. వంశీ కృష్ణ,మిస్టర్ తెలంగాణ,గంగి డా.మల్లేష్,**

**నాగారం, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు):**

రాంపల్లిలో గోల్డెన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. బంగారు యువజన సంఘం ఆహ్వానం మేరకు పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ప్రముఖుల సందడి:

విశ్వసుందరి డా. సృజన, సౌమిత్ మీడియా సంస్థకు చెందిన డా. వంశీ కృష్ణ, ప్రముఖ వైద్యుడు డా. గంగి మల్లేష్, మిస్టర్ తెలంగాణ, జీఎంఎస్ క్రియేషన్స్ నిర్మాత నాలోల్ల కుమార్, రాంపల్లి కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుని పూజలు చేశారు. సాంప్రదాయాల గొప్పతనంపై సందేశాలు:డా. సృజన మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలు దేశవ్యాప్తంగా భక్తి సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని అన్నారు.డా. గంగి మల్లేష్ మాట్లాడుతూ ప్రతి శుభకార్యానికి ముందు గణనాథుని పూజ చేసే మన భారతీయ సంప్రదాయం అందరికీ ఆదర్శమని గుర్తుచేశారు. ఘన సన్మానాలు

ఉత్సవ నిర్వాహకులు ప్రముఖులను శాలువాలు, మొమెంటోలతో సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, ఉత్సవ వేదికను మరింత ఉత్సాహభరితంగా మార్చాయి.

**ప్రజల ఉత్సాహం:**

ఉత్సవ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామ నాయకులు భాస్కర్, నర్సింగరావు తాడితరులు, యువకులు, గ్రామప్రజలు, మీడియా మిత్రులు యాదగిరి తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైభవంగా గణేష్ నవరాత్రులు

**కాజీపేట్ సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)**

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కాజీపేటలోని విష్ణుపురిలో దేవి వారపుత్ర యూత్ ఆధ్వర్యంలో 39 వ గణపతి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్ష వెంకట్ రాజు, క్రాంతి, దుర్గాప్రసాద్, అరవింద్, కిరణ్, సాహిద్, రెహమాన్, సాయి కిరణ్, రియాజ్, సంజయ్, మహేష్, అఖిల్ ,రాహుల్, నవీన్, కళ్యాణ్, గౌతమ్ లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహోత్సవం**

**డాక్టర్ దిలీప్ రెడ్డి, రఘురాం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**నాచారం, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు):**

తార్నాక చింతల్ బస్తీ వినాయక మండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు విశేషంగా సాగుతున్నాయి. ప్రతి సంవత్సరం భక్తి, శ్రద్ధలతో నిర్వహించే ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేపాల్ బోన్ సెట్టింగ్ సెంటర్ వైద్యులు డాక్టర్ దిలీప్ రెడ్డి, రఘురాం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ,చింతల్ బస్తీ వినాయక మండపంలో గత 11 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. భక్తులకు సేవ చేయడం నిజమైన పూజ, అని అన్నారు .ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు టి. లక్ష్మణ్, ఎం. చిన్న, టి.టి. లక్ష్మణ్, మనోహర్, శాంత కుమార్ తదితరులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికులు, భక్తులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అత్యవసర వైద్య వసతులపై మంత్రికి లేఖ రాయనున్న నిరంజన్ రెడ్డి

**వనపర్తి,సెప్టెంబర్3(తెలంగాణ ముచ్చట్లు):**



జిల్లా కేంద్రంలో అత్యవసర వైద్య వసతులు మరింత మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రికి లేఖ రాయనున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు.

బిఆర్ఎస్ నేతలతో కలిసి బుధవారం ఆయన క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం) నిర్మాణం, ఆధునిక పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – "నా హయాంలో 17 కోట్లతో ఈ సెంటర్ మంజూరు చేశాం. 50 బెడ్స్‌తో అత్యవసర వైద్య సేవలు, 25 ఐసీయూ బెడ్స్‌తో ఇంటెన్సివ్ కేర్ అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి" అని తెలిపారు.

అలాగే టిడయాగ్నస్టిక్ హబ్లో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ యంత్రం, నిర్వహిస్తున్న పరీక్షలపై సమీక్షించి, కొన్ని పరీక్షలు అందుబాటులో లేవని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

తరువాత ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఆయన, రోగులతో ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు విని వైద్యులకు సూచనలు చేశారు. "సిబ్బంది రోగులతో మర్యాదగా ప్రవర్తించాలి, పరుష పదజాలం వాడరాదు" అని హెచ్చరించారు. గర్భిణులు, నవజాత శిశువులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, విజయ్‌కుమార్, నాగన్న యాదవ్, హేమంత్ ముదిరాజ్, సుగూర్ మురళి సాగర్, గులాం ఖాదర్ ఖాన్, జోహెబ్ హుస్సేన్, నీలస్వామి, బాగ్యరాజ్, చంద్రశేఖర్, ప్రేమ్‌కుమార్, మునికుమార్, బాలరాజు, శివ గౌడ్, రామస్వామి, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని దయతో సమృద్ధిగా వర్షాలు

◆ అనంతరెడ్డి వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

**పెద్దమందడి,సెప్టెంబర్3(తెలంగాణ ముచ్చట్లు):**



వినాయకుని దీవెనలతో ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుకుంటున్నానని వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జి.ఎల్. అనంతరెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజల పక్షాన ఎలాంటి ఆటంకాలు లేకుండా పరిపాలన కొనసాగిస్తున్నందుకు కృతజ్ఞతలు. జిల్లాలో ఎరువుల కొరత రాకుండా యూరియా కొనుగోలు సజావుగా జరగాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నాను" అన్నారు.

గణేష్ నవరాత్రి సందర్భంగా వెల్టూరు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరెడ్డి, మండపాల నిర్వాహకులు జాగ్రత్తగా విద్యుద్దీకరణ చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "నిమజ్జనం వరకు పోలీసులు ఇచ్చే సూచనలను పాటించి, శాంతి భద్రతలు కాపాడుతూ ఉత్సవాలు ఆనందంగా నిర్వహించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.



# మిలాద్ ఉన్ నబీ పండుగకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి ఆహ్వానం

**వనపర్తి,సెప్టెంబర్3(తెలంగాణ ముచ్చట్లు):**

ఈ నెల 5న (శుక్రవారం) జరగనున్న మిలాద్ ఉన్ నబీ పండుగకు సంబంధించిన ఆహ్వాన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, యువకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిను కలిసి పండుగ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు.

ఆహ్వాన కార్యక్రమంలో పలస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, పరంజ్యోతి, కంచ రవి, బండారి కృష్ణ, నీల స్వామి, మాధవరెడ్డి, డేగ మహేశ్వర్ రెడ్డి, కాగితాల గిరి, శేఖర్, నరేష్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, డ్యానియల్ అస్లాం, అక్రమ్, ఆరిఫ్, ఎకె. పాషా, ఇమ్రాన్, నాయుం, యూసఫ్, శ్రీనివాస్ రెడ్డి, మధు, షాకీర్ హుస్సేన్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు

**పెద్దమందడి,సెప్టెంబర్3(తెలంగాణ ముచ్చట్లు):**



పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన ఆహారం, శుభ్రత, ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిప్రసాద్ మాట్లాడుతూ – "పిల్లల శారీరక మానసికాభివృద్ధికి సరైన పోషకాహారం ఎంతో అవసరం. గర్భిణీలు, బాలింతలు తీసుకునే ఆహారంలో కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, పప్పులు తప్పనిసరిగా ఉండాలి. పోషకాహారం లోపం వల్ల అనారోగ్యం, రక్తహీనత వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆహారాన్ని వినియోగించుకోవాలి" అని సూచించారు.

ఏఎన్ఎం తారా దేవి మాట్లాడుతూ శుభ్రత, శానిటేషన్, తాగునీటి ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంచే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు పుష్పలత, బీరమ్మ, యాదమ్మ సరోజినీలు చిన్నారులకు పోషకాహారం ప్రాముఖ్యతపై పాటలు, ఆటల ద్వారా అవగాహన కల్పించారు. ఆశా వర్కర్లు వసంత, సుగుణ, ఖజమ్మ, మమతలు గర్భిణీలకు అవసరమైన సలహాలు ఇచ్చి, ఐరన్, కాల్షియం మాత్రల వాడకం గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొని పోషకాహారం ప్రయోజనాలపై అవగాహన పొందారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.



# వినాయక మండపంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు

**ఏ.ఎస్.రావు నగర్, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)**

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల డా. ఏ.ఎస్.రావు నగర్ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడి విగ్రహానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండప ప్రాంగణంలో భక్తుల సందడి కనిపించింది. స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గణనాథుడి దివ్యదర్శనం కోసం వచ్చిన భక్తులకు వాలంటీర్లు ప్రసాదం పంపిణీ చేశారు. పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# చర్లపల్లి డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**చెర్లపల్లి, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు)**



గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం చెర్లపల్లి గ్రామం, చిన్న చెర్లపల్లి, సోనియా గాంధీ నగర్ ఫేజ్ 2 ,ఫేజ్ 3 లో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయుర్ ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. చెర్లపల్లి డివిజన్ లో చెర్లపల్లి గ్రామం ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం యాదగిరి ఏర్పాటు చేసిన వినాయక మండపం చిన్న చెర్లపల్లి యువతేజ యూత్ అసోసియేషన్ రామకృష్ణ, బాలరాజు, కొండ రవి.చిన్న చెర్లపల్లి గ్రామం సిద్ధి వినాయక్ యువజన సంఘం పాండు ముధిరాజ్, శివ గౌడ్, విజయ్ ముధిరాజ్ ,మోడీ సిల్వర్ ఓక్ విల్లాస్ యువజన సంఘం, రాజేష్ వంశరాజ్ , కిరణ్‌కుమార్, రఘుపతి రెడ్డి, దినేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నగరంగా రెడ్డి, స్వామి, హన్మంతు, దినుు, సోనియా గాంధీ నగర్ ఫేజ్ 2 కాలనీ అధ్యక్షుడు దాసరి కణకాయ , సంపత్, ప్రభాకర్, నాగేష్,

సోనియా గాంధీ నగర్ ఫేజ్ 3 కాలనీ అధ్యక్షుడు నల్లాల కంకయ్య, వెంకటేష్, చందు, పరశురాం, రాములు నాయక్ రాజీవ్ గృహ కల్ప కాలనీ అధ్యక్షుడు పరుశురాం చెర్లపల్లి లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమం లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి , గడ్డం యాదగిరి,కాశెట్టి ప్రసాద్, నాగ శేషు,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,భూపాల్ రెడ్డి, అజీజ్, లింగం, కోబారి నాగరాజ్, సర్ఫరాజ్, ముర్తజా, హీరాలాల్ నాయక్, ప్రదీప్, వెంకటేష్, సత్యనారాయణ, ఉపేందర్, శివ గౌడ్ మరియు వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**హన్మకొండ,సెప్టెంబర్03 (తెలంగాణ ముచ్చట్లు):**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం ఆరుగురికి 3 లక్షల 40 వేల రూపాయల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు.ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఒక వరంలా ఉపయోగపడుతోందని తెలిపారు. వేలాది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా నిరంతరం కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసినందుకు లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.




# నండూరి రామ్మోహన్ రావు 14వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల

**ఏ.ఎస్.రావు నగర్, సెప్టెంబర్ 3 (తెలంగాణ ముచ్చట్లు):**

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ వైజ్ఞానిక సామాజిక రచయిత నండూరి రామ్మోహన్ రావు 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో నివాళి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. తెలుగు పండిట్ విద్వాన్ లక్ష్మయ్య నండూరి రామ్మోహన్ రావు చిత్రపటాని కి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నండూరి రామ్మోహన్ రావు పలు పత్రికలకు ఎడిటర్‌గా పనిచేసినట్లు, తాత్విక అంశాలపై విశిష్టమైన గ్రంథాలు రచించినట్లు గుర్తుచేశారు.విశ్వ దర్శిని పుస్తకం తాత్విక చింతనతో రాసిన గొప్ప రచన. అలాగే మానవ పరిణామ క్రమం, విశ్వరూపం వంటి గ్రంథాలు విజ్ఞానానికి బలమైన పునాది వేశాయి. ఆయనలాంటి లోతైన విజ్ఞానపరమైన పుస్తకాలు వేరెవరూ రాయలేదనడం అతిశయోక్తి కాదు" అని అన్నారు.కార్యక్రమంలో లక్ష్మయ్య, గొడుగు యాదగిరిరావు, జయరాజ్ తదితరులు ప్రసంగించి, నండూరి రామ్మోహన్ రావు సేవలను స్మరించారు. అనంతరం సభ్యులందరూ ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఎన్. శ్రీనివాస్, ఉన్నికిష్ణన్, గౌస్య, జయరాజ్, జే. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో అరెస్టైన ఆప్ ఎమ్మెల్యే.. పోలీసులనే కాల్చి కస్టడీ నుంచి పరార్

**న్యూఢిల్లీ:** పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి చెందిన ఎమ్మెల్యేపై వచ్చిన అత్యాచారం ఆరోపణలతో మంగళవారం రోజు ఉదయం పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. జీపులో ఎక్కించుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్తుండగా.. ఎమ్మెల్యే అనుచరులు వచ్చి ఆ వాహనాన్ని అడ్డుకున్నారు. ఈక్రమంలోనే పోలీసులపై కాల్పులు జరిపారు. ఎమ్మెల్యేకు కూడా గన్ ఇవ్వగా.. ఆయన కూడా పోలీసులపై కాల్పులకు తెగబడ్డారు. ఆపై అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పటియాలాలోని సనూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న హర్మీత్ పఠాన్‌మజ్రాపై.. జిరాక్‌పూర్‌కు చెందిన ఓ మహిళ అత్యాచారం ఆరోపణలు చేసింది. ఈమేరకు ఎమ్మెల్యే హర్మీత్ సింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముఖ్యంగా తనకు విడాకులు అయ్యాయని చెబుతూ.. తనతో అక్రమ సంబంధం కొనసాగించాడని ఆరోపించింది. ఆ తర్వాత తనపై బెదిరింపులకు పాల్పడ్డట్లు వివరించింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. మంగళవారం రోజు ఉదయమే కర్నాల్ వెళ్లి మరీ ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నారు. జీపులో ఎక్కించుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్తుండగా.. మధ్యలో ఆయన అనుచరులు వచ్చారు. పోలీసుల వాహనాన్ని అడ్డుకుని కాల్పులు జరిపారు. ఎమ్మెల్యే పఠాన్‌మజ్రాను తమవైపు లాక్కొని ఆయనకు కూడా ఓ తుపాకీ ఇచ్చారు. ఆపై ఎమ్మెల్యే హర్మీత్ సింగ్ కూడా పోలీసులపై కాల్పులు జరిపారు. చివరకు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు కాగా.. వెంటనే వారిద్దరినీ ఆస్పత్రికి తరలించారు. మరోవైపు మరికొంత మంది పోలీసులను పిలిపించుకుని మరీ.. ఎమ్మెల్యే, ఆయన అనుచరులను పట్టుకునేందుకు తీవ్రంగా గాలిస్తున్నారు.



# భూకంపంతో నష్టపోయిన అఫ్గానిస్థాన్‌కు ఇండియా ఆపన్నహస్తం

**న్యూఢిల్లీ:** అఫ్గానిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ భూకంపం వల్ల సుమారు 800 మందికి పైగా మరణించారని.. 2800 మందికి పైగా గాయపడ్డారని తెలుస్తోంది. భూకంప తాకిడికి విలవిల్లాడుతున్న అఫ్గానిస్థాన్‌కు భారతదేశం ఆపన్నహస్తం అందించేందుకు ముందుకు వచ్చింది. అఫ్గానిస్థాన్ భూకంప బాధితులను ఆదుకునేందుకు అత్యవసర సహాయక సామగ్రిని పంపింది. ఈమేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్ వేదికగా ఒక ప్రకటన చేసింది. భూకంపం సంభవించిన నేపథ్యంలో అఫ్గానిస్థాన్‌కు భారతదేశం మానవతా సహాయం అందిస్తోంది అని ప్రకటించింది. అలానే ఇండియా నుంచి అఫ్గాన్ పంపుతున్న సహాయక సామగ్రి ఉన్న ట్రక్కుల ఫోటోలను కూడా షేర్ చేసింది. వీటిల్లో బియ్యం బస్తాలు, ఇతర ఆహార పదార్థాలు ఉన్నాయి. ఈ కష్ట సమయంలో అఫ్గానిస్థాన్కు అండగా ఉంటామని భారతదేశం స్పష్టం చేసింది.నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (ఎన్‌సీఎస్) ప్రకారం అఫ్గానిస్థాన్‌లో సంభవించిన భూకంప తీవ్రత రిక్టర్ స్కేలు మీద 6.3 నమోదైంది. పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా భూప్రకంపనలు సంభవించాయని తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ భూకంపం గురించి తాలిబాన్ అధికారి ఒకరు కీలక ప్రకటన చేశారు. ఇది గత దశాబ్దంలోనే అత్యంత తీవ్రమైన భూకంపం అని ప్రకటించారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి అని తెలిపారు. అఫ్గానిస్థాన్‌లో భూకంపం నేపథ్యంలో.. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక ప్రకటన చేశారు. విపత్తు గురించి అఫ్గాన్ విదేశాంగ మంత్రి మౌలవి అమీర్ ఖాన్ ముత్తఖితో మాట్లాడినట్లు తెలిపారు. భూకంపం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికి జైశకంర్ సంతాపం తెలిపారు. అలానే అఫ్గానిస్థాన్‌కు భారత్ ఇప్పటికే సహాయక సామగ్రిని పంపిందని వెల్లడిరచారు. 1000 కుటుంబాలకు సరిపడా టెంట్లు, 15 టన్నుల ఆహార పదార్థాలను కాబూల్ నుండి కునార్‌కు తరలించామని చెప్పారు. భారత రాయబార కార్యాలయం ఈ సహాయక చర్యలను పర్యవేక్షిస్తోందన్నారు. ఈ మేరకు జైశంకర్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'నేడు అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి మౌలవి అమీర్ ఖాన్ ముత్తఖితో మాట్లాడాను. భూకంపం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. భారతదేశం ఈరోజు కాబూల్‌లో 1000 కుటుంబాలకు సరిపడా టెంట్లు పంపింది. 15 టన్నుల ఆహార పదార్థాలను భారత మిషన్ ద్వారా కాబూల్ నుండి కునార్‌కు వెంటనే తరలిస్తున్నాము. రేపటి నుండి భారతదేశం నుండి మరింత సహాయక సామగ్రి పంపుతాము. భూకంపంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఈ కష్ట సమయంలో భారతదేశం అఫ్గానిస్థాన్‌కు అండగా ఉంటుంది' అంటూ జైశంకర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అమెజాన్‌లో ఉద్యోగులకు కొత్త ఫోన్ వినియోగ పాలసీ




ప్రముఖ ఈకామర్స్ దిగ్గజం అమెజాన్, ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కంపెనీ అందించిన ఫోన్లను ఉద్యోగులు ఎంతమేరకు వ్యక్తిగత అవసరాలకు వాడుతున్నారో లెక్క చెప్పాలని ఆదేశించింది. ఈ కొత్త నిబంధన ఇప్పుడు ఉద్యోగుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది., కంపెనీ ఇచ్చిన ఫోన్లను పనికి ఎంత శాతం, సొంతానికి ఎంత శాతం ఉపయోగిస్తున్నారో ఉద్యోగులు ప్రతినెలా నివేదించాల్సి ఉంటుంది. ఈ నివేదిక ఆధారంగా, ఉద్యోగులకు ఇచ్చే 50 డాలర్ల నెలవారీ రీయింబర్స్‌మెంట్‌లో సర్దుబాట్లు చేయనున్నారు. అంటే, వ్యక్తిగత వాడకం పెరిగితే రీయింబర్స్‌మెంట్ తగ్గుతుందన్న మాట. సీఈఓ ఆండీ జాస్సీ నేతృత్వంలో కంపెనీలో కఠినమైన పని సంస్కృతిని తిరిగి తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ ఫోన్ల వాడకంపై నిఘా ఒక్కటే కాదు, కంపెనీలో అనేక విషయాల్లో మైక్రో మేనేజ్‌మెంట్ పెరిగిందని 'బిజినెస్ ఇన్‌సైడర్' నివేదిక పేర్కొంది. రిటైల్ విభాగంలోని ఉద్యోగులు ఏదైనా వ్యాపార పర్యటనకు వెళ్లాలంటే, దానివల్ల కంపెనీకి వచ్చే లాభాలు, నిర్దిష్ట లక్ష్యాలను ముందుగానే వివరించి అనుమతి తీసుకోవాల్సి వస్తోంది. అలాగే భోజన ఖర్చుల వివరాలను కూడా క్షుణ్ణంగా నమోదు చేయాల్సి వస్తోంది. ''ఇదే నా సొంత డబ్బయితే ఎలా ఖర్చుపెట్టేవాడిని'' అని ప్రతి ఉద్యోగి ఆలోచించాలని ఆండీ జాస్సీ పదేపదే సూచిస్తున్నారు.అయితే, కంపెనీ తీసుకుంటున్న ఈ కఠిన చర్యలపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కంపెనీ ఫోన్‌ను ఒక సాధారణ ప్రయోజనంగా భావించే తాము, ఇప్పుడు దాని వాడకంపై కూడా ఇంతలా నిఘా పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఈ పరిణామాలు తమ ఉద్యోగ భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని వారు అంటున్నారు.ఈ విషయంపై అమెజాన్ ప్రతినిధి స్పందిస్తూ, ఇది కంపెనీ ప్రాథమిక సూత్రమైన ఆర్థిక క్రమశిక్షణలో భాగమేనని తెలిపారు. ''వేగవంతమైన పనితీరు కనబరిచే సంస్కృతికి తిరిగి వెళ్లే ప్రయత్నమిది'' అని ఆయన వివరించారు. ఏదేమైనా, టెక్ దిగ్గజం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు ఉద్యోగుల్లో మాత్రం కలవరం రేపుతున్నాయి.

# 206 పాయింట్లు పతనమైన సెన్సెక్స్




దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఒడుదొడుకుల మధ్య నష్టాలతో ముగిశాయి. ఉదయం ట్రేడిరగ్‌లో సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, జీఎస్టీ మండలి సమావేశం, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ గడువు ముగింపు నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో భారీగా లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు ఆరంభ లాభాలను కోల్పోయి చివరికి నష్టాల్లో స్థిరపడ్డాయి.ట్రేడిరగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 206.61 పాయింట్లు క్షీణించి 80,157.88 వద్ద స్థిరపడిరది. ఉదయం 80,520.09 పాయింట్ల వద్ద సానుకూలంగా మొదలైన సెన్సెక్స్, ఒక దశలో 80,761.14 పాయింట్ల ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. అయితే, అమ్మకాల ఒత్తిడి పెరగడంతో నష్టాల్లోకి జారుకుంది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 45.45 పాయింట్లు నష్టపోయి 24,569.60 వద్ద ముగిసింది.''మంచి స్థూల ఆర్థిక గణాంకాలతో వచ్చిన ఆరంభ లాభాలను దేశీయ మార్కెట్లు నిలుపుకోలేకపోయాయి. జీఎస్టీ మండలి సమావేశం, ఎఫ్%డ%ఓ ఎక్స్‌పైరీ కారణంగా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ముఖ్యంగా బ్యాంకింగ్ స్టాక్స్ పతనానికి దారితీశాయి'' అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ బ్యాంక్ సూచీ 341 పాయింట్లు, నిఫ్టీ ఆటో 75 పాయింట్లు, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 170 పాయింట్ల మేర నష్టపోయాయి. అయితే, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ సూచీ మాత్రం 631 పాయింట్లు లాభపడి మార్కెట్లకు కొంత ఊరటనిచ్చింది. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి.ఇక కరెన్సీ మార్కెట్‌లో, డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా 0.05 పైసలు బలపడి 88.16 వద్ద ట్రేడ్ అయింది. రానున్న రోజుల్లో రూపాయి 87.85 నుంచి 88.40 మధ్య కదలాడవచ్చని, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాల వైపే మొగ్గు చూపుతుండటంతో మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది అంచనా వేశారు.




# నింగినంటిన బంగారం ధరలు


భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది. 2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది. మంగళవారం కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.1,26,100కి చేరింది. గడిచిన మూడు సెషన్లలో కిలో వెండిపై రూ.7,100 పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ లోహం ధర ఏకంగా 40.58 శాతం ఎగిసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 89,700గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 3,477.41 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్‌ల అనిశ్చితి, ఫెడ్ స్వతంత్రతపై ఆందోళనలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, భౌగోళిక ఆందోళనలు బంగారు ధరలను పెంచాలని నిపుణులు భావిస్తున్నారు.

# ఔషధాలపై 200 శాతం టారిఫ్‌లు!

విదేశీ ఔషధాలపై 200 శాతం టారిఫ్‌లను విధించే యోచనలో ఉన్నామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. కోవిడ్ 19 మహమ్మారి సమయంలో ఎదురైన ఔషధ లోటు సంక్షోభం నేపథ్యంలో దేశీయ ఔషధ ఉత్పత్తిని పెంచాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే ఆటోమొబైల్స్, స్టీల్ వంటి వస్తువులపై విధించిన టారిఫ్‌లను ఔషధ రంగానికి విస్తరించే పనిలో ఉన్నారని స్పష్టమవుతోంది. చాలా ఔషధాలపై ఎలాంటి సుంకాలు లేకుండా ఇప్పటి వరకు అనుమతిస్తోంది. అయితే ఫార్మాపై సుంకాల పెంపు అమలకు ఏడాది నుంచి ఏడాదిన్నర వరకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంది. తద్వారా కంపెనీలు స్థానిక తయారీ, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించడానికి వీలుంటుంది. ఔషధాలపై 200 శాతం సుంకాల అమలు 2026 చివరి నుండి ప్రారంభం కావచ్చని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. ఈ టారిఫ్‌లు అమెరికాలో ఔషధ ధరలను భారీగా పెంచనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత నిల్వలు 6 నుంచి 18 నెలలు సరిపడ ఉన్నాయని అంచనా. అమెరికా ఈ నూతన టారిఫ్ ప్రతిపాదనలు భారత్, చైనా నుంచి వచ్చే ఔషధాలపై ఎక్కువ ప్రభావం చూపనున్నాయి.




# లగ్జరీ ఈవీలపై జీఎస్టీ పెంచే యోచనలో ప్యానెల్



జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి బుధవారం జీఎస్టీ కౌన్సిల్ సమావేశం మొదలు కానుంది. ఈ సమావేశంలో 46,000 డాలర్ల(రూ. 40 లక్షలకు పైన) ఖరీదైన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల(ఈవీ)పై భారీ సుంకాలను పెంచాలని ప్యానెల్ ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం వల్ల టెస్లా, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, బీవైడీ వంటి కంపెనీలు తీవ్రంగా ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ పన్ను వ్యవస్థను సంస్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అధిక సుంకాల కారణంగా అమెరికాతో సంబంధాలు దెబ్బతింటున్న నేపథ్యంలో ప్రజలు దేశీయ వస్తువులనే ఎక్కువగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. అందుకోసం షాంపూల నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు ప్రతిదీ చౌకగా లభించేలా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)లో శ్లాబుల సంఖ్యలను రెండుకు తగ్గించారు. ఈ క్రమంలోనే జీఎస్టీ కౌన్సిల్ ప్రధాని మోడీ సూచనలకు అనుగుణంగా అనేక వస్తువులపై జీఎస్టీలో కోతకు అంగీకరించింది. అయితే, దీన్ని భర్తీ చేసేందుకు ఈవీ కార్లపై పన్నులను పెంచాలని సిఫార్సు చేసింది. అందులో భాగంగా రూ. 2040 లక్షల మధ్య ఉన్న ఈవీలపై ప్రస్తుతం 5 శాతం ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచాలని సూచించింది. అలాగే, రూ. 40 లక్షల కంటే ఎక్కువ ఖరీదైన ఈవీలపై 28 శాతానికి పెంచాలని ప్రతిపాదించింది. లగ్జరీ కార్లను ఉన్నత వర్గాలే కొనుగోలు చేస్తాయని, కంపెనీలు సైతం వాటిని దేశీయంగా తయారు చేయకుండా ఎక్కువగా దిగుమతి చేసుకుంటాయని వివరించింది. కానీ, ప్రభుత్వం 28 శాతం జీఎస్టీ శ్లాబును పూర్తిగా తొలగించాలని నిర్ణయించడంతో ఈవీలపై పన్నును 18 శాతానికే పరిమితం చేయాల్సి ఉంటుంది. లేదా లగ్జరీ వస్తువుల కోసం సూచించిన 40 శాతం పన్ను పరిధిలోకి చేర్చాల్సి ఉంటుంది. ఈ అంశాలను జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయిస్తారని ప్రభుత్వ వర్గాలు వెల్లడిరచాయి.

# ఎంసీఎల్ఆర్ తగ్గించిన పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రభుత్వ రంగ బ్యాంకులు పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్‌బేస్డ్ లెండిరగ్ రేట్లను(ఎంసీఎల్ఆర్) తగ్గించాయి. దీనివల్ల ఇళ్ల, వాహన రుణాలు తీసుకునే వారికి ప్రయోజనం కలుగుతుంది. పీఎన్‌బీ వివిధ కాలవ్యవధులపై 15 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్‌ను తగ్గించింది. ఓవర్‌నైట్ కాలపరిమితిపై ఎంసీఎల్ఆర్‌ను 8.15 శాతం నుంచి 8 శాతానికి తగ్గించింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్‌ను 8.25 శాతానికి, మూడు నెలల ఎంసీఎల్ఆర్‌ను 8.45 శాతానికి, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతానికి తగ్గించింది. అదేవిధంగా రిటైల్ రుణాలపై ప్రభావం చూపే ఏడాది కాలవ్యవధి కలిగిన ఎంసీఎల్ఆర్‌ను 8.80 శాతానికి తగ్గించింది. మూడేళ్ల కాలానికి 9.10 శాతానికి చేర్చింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్‌ను 7.95 శాతానికి, నెల రోజుల నుంచి ఆరు నెలల కాలవ్యవధులపై 10 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది. రుణాలపై ప్రభావం చూపే ఏడాది ఎంసీఎల్ఆర్‌ను 8.85 శాతానికి, మూడేళ్ల ఎంసీఎల్ఆర్‌ను 9 శాతానికి తగ్గించింది. ఎంసీఎల్ఆర్ అనేది బ్యాంకులు రుణాలపై వసూలు చేసే కనీస వడ్డీ రేట్లు. ఇది గృహ, వ్యక్తిగా, వ్యాపార రుణాలను ప్రభావితం చేస్తుంది.




# మరింత చౌకగా భారత్‌కు రష్యా ముడిచమురు

ఓవైపు రష్యాతో చమురు వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి చేస్తున్నది. అయితే అమెరికా బెదిరింపులు, విమర్శలు కొనసాగుతున్నప్పటికీ, భారతీయ చమురు కంపెనీలకు రష్యా ముడి చమురు మరింత చౌకగా లభిస్తోంది. రష్యా గ్రిడ్ నుంచి చమురు ఆఫర్ పొందిన వ్యక్తులు దీని గురించి వెల్లడిస్తూ.. ఇటీవల బ్రెంట్ చమురు కంటే 3-4 డాలర్లు తక్కువకే లభించినట్టు చెప్పారు. ఇవే ధరలు సెప్టెంబర్ ఆఖరి వారంతో పాటు అక్టోబర్ నెల సరఫరాకు కూడా వర్తిస్తుంది. గతవారం రష్యాకు చెందిన ఉరల్స్ గ్రేడ్ చమురు బ్యారెల్‌కు 2.5 డాలర్ల తక్కువకే వచ్చింది. అంతకుముందు జూలైలోనూ 1 డాలర్ డిస్కౌంట్‌తో చమురు లభించింది. మరోవైపు అమెరికా నుంచి రవాణా అయ్యే చమురు సాధారణ రేట్ల కంటే ఎక్కువగా, బ్రెంట్‌తో పోలిస్తే 3 డాలర్లు ఎక్కువగా ఉందని అనలిస్టులు చెబుతున్నారు. రష్యా ఎగుమతి చేసే చమురులో ఉరల్స్ గ్రేడ్ ముఖ్యమైనది. దీన్ని రాష్య నుంచి ప్రపంచంలోని అనేక దేశాలకు సరఫరా చేస్తారు. గత కొంతకాలంగా సముద్ర మార్గంలో ఈ చమురును భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకుంది. కాగా, అమెరికా ఎంత ఒత్తిళ్లకు గురి చేసినప్పటికీ భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరా దేశంగా కొనసాగుతోంది. జూలై నెలలో రూ. 31,775 కోట్ల విలువైన చమురును రష్యా నుంచి మనదేశం కొనుగోలు చేసింది. ఇది మనదేశ దిగుమతుల్లో 31.4 శాతం వాటాను దక్కించుకోగా, ఆ తర్వాత ఇరాక్ 17.1 శాతం, అరేబియా 16.1 శాతం, యూఏఈ 11.8 శాతం కలిగి ఉన్నాయి.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# టబ్బుల్లో వరదనీటిని నిల్వ చేయమన్న పాక్ మంత్రి వ్యాఖ్యలపై చర్చల దుమారం



పాకిస్థాన్‌ను భారీ వరదలు విస్తృతంగా ప్రభావితం చేస్తున్నాయి. లక్షల మందిని ఇబ్బందులు పెట్టుతున్న ఈ విపత్తుపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ ఆశ్చర్యకర వ్యాఖ్యలు చేశారు.వరదనీటిని శాపం కాకుండా అదృష్టంగా చూడాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు నీటిని వృథా పోనివ్వకుండా ఇంటి వద్ద టబ్‌లు, కంటెయినర్లలో నిల్వ చేసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.పంజాబ్ సహా పాక్‌లోని అనేక ప్రావిన్సుల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే 2వేలకుపైగా గ్రామాలు వరదలతో మునిగిపోయాయి. లక్షలాది మంది ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఒక్క పంజాబ్‌లోనే సుమారు 7లక్షల మంది పునరావాసం పొందినట్లు అంచనా. పాక్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వివరాల ప్రకారం జూన్ 26 నుంచి ఆగస్టు 31 మధ్యకాలంలో వరదల కారణంగా 854 మంది ప్రాణాలు కోల్పోగా, 1100 మందికి పైగా గాయపడ్డారు. ప్రభుత్వ సహాయ చర్యలు ఆలస్యం కావడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో ఒక స్థానిక మీడియా ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ''ప్రజలు నిరసనలకు దిగే బదులు, ముందు ఆ నీటిని సేకరించుకోవాలి. ఇంట్లో ఉన్న టబ్‌లు, కంటెయినర్లలో నీటిని నిల్వ చేస్తే భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ఈ వరదనీటిని శాపం కాదని, ఒక అవకాశంగా చూడాలి'' అని అన్నారు. అంతేకాకుండా పెద్ద ప్రాజెక్టుల కోసం దశాబ్దాల తరబడి ఎదురుచూడకుండా, త్వరగా పూర్తయ్యే చిన్న డ్యామ్‌లు నిర్మించుకోవడం మంచిదని సూచించారు. నీటిని వృథా చేయకుండా నిల్వ చేసుకోవడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

# హాంకాంగ్‌లో లగ్జరీ డిన్నర్ డేట్ డ్రామా.. యువకుడి మోసం బయటపడ్డ కథ

హాంకాంగ్‌లో ఓ యువకుడు తాను లాయర్ అని చెప్పుకుని ఓ యువతిని ఆకట్టుకోవడానికి ఓ హైఎండ్ హోటల్‌కు డిన్నర్‌కు తీసుకెళ్లాడు. ఆ యువతిని ఇంప్రెస్ చేయడానికి అతను లగ్జరీ వాతావరణంతో కూడిన డిన్నర్‌ను ఎంచుకున్నాడు, అయితే ఈ డేట్ అనూహ్య మలుపు తిరిగింది. ఖరీదైన షాంపైన్‌తో సహా విలాసవంతమైన మెనూ ఆర్డర్ చేసిన ఈ యువకుడు, రొమాంటిక్ సాయంత్రం సొగసైన అనుభవంగా మారుతుందని భావించాడు. కానీ, బిల్లు చూసిన తర్వాత అతని ప్లాన్ గాడితప్పింది. డిన్నర్ ముగిసిన తర్వాత వచ్చిన బిల్లు దాదాపు 8.9 లక్షల రూపాయలు ఉండటంతో యువకుడు షాక్‌కు గురయ్యాడు. బిల్లులో అత్యధిక భాగం అతను ఆర్డర్ చేసిన ఖరీదైన షాంపైన్‌దే. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థోమత లేక, అతను హోటల్ నుంచి పారిపోయాడు, యువతిని ఆ బిల్లుతో ఒంటరిగా వదిలేసి. ఈ ఘటన యువతికి ఊహించని ఆర్థిక భారంగా మారింది, ఆమె ఆ బిల్లును సొంతంగా చెల్లించవలసి వచ్చింది. ఈ మోసపూరిత చర్యతో కోపం చెందిన యువతి, పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు ఆధారంగా, హాంకాంగ్ పోలీసులు నిందితుడిని వెంటనే అరెస్టు చేశారు. అతను తన వృత్తి గురించి అబద్ధం చెప్పి, యువతిని మోసం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ప్రస్తుతం అతనిపై మోసం, బిల్లు చెల్లించకుండా పారిపోవడం వంటి ఆరోపణలతో విచారణ జరుగుతోంది. ఈ ఘటన హాంకాంగ్‌లో సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. లగ్జరీ జీవనశైలిని అనుకరించే వారిపై అప్రమత్తంగా ఉండాలని ఈ సంఘటన హెచ్చరికగా నిలిచింది. యువతి ఈ ఘటన నుంచి బయటపడినప్పటికీ, ఆమెకు ఆర్థికంగా, భావోద్వేగపరంగా ఎదురైన ఇబ్బందులు ఈ కథను ఒక హెచ్చరికగా మార్చాయి. నిందితుడి విచారణ పూర్తయ్యే వరకు ఈ కేసు మరిన్ని వివరాలను వెల్లడిరచే అవకాశం ఉంది.

# ఆస్ట్రేలియాలో వలస వ్యతిరేక నిరసనలు




ఆస్ట్రేలియాలో వలస వ్యతిరేక నిరసనలు ఉద్ధృతం అయ్యాయి. ఆదివారం రోజు దాదాపు 20 నగరాల్లో సామూహిక వలసలకు వ్యతిరేకంగా వేలాది మంది ఆస్ట్రేలియన్లు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.ముఖ్యంగా భారత సంతతికి చెందిన వారిని లక్ష్యంగా చేసుకున్నారు. వాస్తవానికి ఆస్ట్రేలియా జనాభాలో వలసలు ఎప్పటి నుంచో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయాయి. చారిత్రక వలసల నమూనాలతో పోల్చినప్పుడు.. భారతీయ వలసదారుల సంఖ్య శాతం పరంగా పెరిగినప్పటికీ.. దేశ జనాభాలో వారి శాతం ఇప్పటికీ స్వల్పమే. గడిచిన కొద్ది సంవత్సరాలలో భారతదేశం నుంచి వలస వచ్చిన వారి సంఖ్య కాస్త పెరిగింది. బ్రిటన్ తరువాత ఆస్ట్రేలియాలో రెండో అతి పెద్ద వలస సమాజం భారతీయ సంతతి వారిదే. అయితే సుమారు 8.4 లక్షల మంది భారతీయ మూలాలున్నవారు ఆస్ట్రేలియాలో నివసిస్తున్నప్పటికీ.. ఇది దేశ జనాభాలో కేవలం 3.2 శాతానికి మాత్రమే పరిమితం అయింది. కానీ నిరసనకారులు మాత్రం గత ఐదు సంవత్సరాలలో ఆస్ట్రేలియాకు వచ్చిన భారతీయుల సంఖ్య, గత 100 సంవత్సరాలలో గ్రీక్, ఇటాలియన్ల కంటే ఎక్కువ అంటూ ఆరోపిస్తున్నారు. ఇది కేవలం వలసలకు సంబంధించిన విషయం మాత్రమే కాదని.. దేశ జనాభా, సంస్కృతిని నాశనం చేసే ప్రయత్నమని చెప్పారు. అందుకే భారతీయులు దేశాన్ని వదిలి వెళ్లిపోవాలంటూ నినాదాలు చేశారు. ఈ వాదనలు జాత్యహంకారంపై ఆధారపడి ఉన్నాయని ఆస్ట్రేలియా ప్రభుత్వం, ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ఖండిరచాయి. ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ సైతం దీనిపై స్పందించి.. ఈ ఆరోపణలు సరైనవి కావన్నారు. మరోవైపు ఆస్ట్రేలియా దేశ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి అన్నా అలి.. ఆస్ట్రేలియా ఒక బహుళసంస్కృతిక దేశమని, ఈ రకమైన జాతి వివక్షలకు, విద్వేషాలకు ఇక్కడ తావు లేదని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలు దేశంలో విభజనను సృష్టించేందుకు చేస్తున్నవని, సమాజంలో సామరస్యానికి ఇవి తోడ్పడవని ఆమె అన్నారు. ముఖ్యంగా నియోనాజీలతో ఈ ర్యాలీలకు ఉన్న సంబంధాలపై దర్యాప్తు జరుగుతోందని అధికారులు తెలిపారు. ఈ నిరసనల కారణంగా ఆస్ట్రేలియాలోని భారతీయ సమాజం భయాందోళనలకు గురవుతోంది. ఈ పరిస్థితిపై భారత ప్రభుత్వం కూడా స్పందించింది. ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులు, నివాసితులు సురక్షితంగా ఉన్నారని నిర్ధారించుకోవాలని.. వారి భద్రతకు సంబంధించి ఆస్ట్రేలియా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. జాతి వివక్ష లేదా విద్వేష పూరిత చర్యలు ఎదుర్కొంటే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.

# పుతిన్, జిన్‌పింగ్ భేటీ.. ఇరు దేశాల సంబంధాలపై డిస్కషన్



రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్ లు మంగళవారం భేటీ అయ్యారు. చైనా రాజధాని బీజింగ్‌లో సమావేశమైన ఇరువురు నేతలు రెండు దేశాల సంబంధాలపై చర్చించారు. మాస్కో, బీజింగ్ సంబంధాలు మెరుగైన స్థాయిలో ఉన్నాయని ప్రశంసించారు. తాము ఎల్లప్పుడూ కలిసే ఉన్నామని, ముందు కూడా ఇలాగే ఉంటామని పుతిన్ తెలిపారు. చైనారష్యా సంబంధాలు అంతర్జాతీయ మార్పులను తట్టుకున్నాయని జిన్ పింగ్ తెలిపారు. మరింత న్యాయమైన, సహేతుకమైన ప్రపంచ పాలన వ్యవస్థ నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి మాస్కోతో సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని స్పష్టం చేశారు. అంతకుముందు పుతిన్ పాక్ ప్రధాని షరీఫ్‌తోనూ సమావేశమయ్యారు. కాగా, రెండో ప్రపంచ యుద్ధం ముగిసి 80 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో చైనా బుధవారం విక్టరీ పరేడ్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి పుతిన్ సహా పలు దేశాధినేతలు హాజరుకానున్నట్టు తెలుస్తోంది.

# పాకిస్థాన్‌కు మద్దతిస్తున్నామని మాపై భారత్ కక్షగట్టింది..

పాకిస్థాన్‌తో సన్నిహిత సంబంధాల కారణంగా ప్రపంచ వేదికల్లో భారత్ తమపై 'ప్రతీకారం' తీర్చుకోవాలని చూస్తోందని అజర్‌బైజాన్ సంచలన ఆరోపణలు చేసింది. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ)లో పూర్తిస్థాయి సభ్యత్వం కోసం తాము చేసిన ప్రయత్నాలను భారత్ అడ్డుకుందని ఆ దేశం ఆరోపణలు చేసిన మర్నాడే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. అజర్‌బైజాన్ మీడియా కథనాల ప్రకారం.. తమ ఆకాంక్షను భారత్ అడ్డుకోవడం ద్వారా 'పరస్పర దౌత్య సూత్రాలను' ఉల్లంఘించిందని ఆరోపించింది. అలాగే, న్యూఢిల్లీ ఈ నిర్ణయం తీసుకోవడానికి ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు బాకు ఇచ్చిన మద్దతే కారణమని పేర్కొంది. కాగా, చైనాలోని తియాంజిన్‌లో జరిగిన ఎస్‌సీఓ సమావేశానికి హాజరైన అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియోవ్.. పాక్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణలో పాక్ విజయం సాధించిందని పేర్కొంటూ ఇస్లామాబాద్‌ను అభినందించారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ తమపై ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నా.. పాకిస్థాన్‌తో మా సన్నిహిత సంబంధాలు మాత్రం కొనసాగుతాయని అలియోవ్ స్పష్టం చేశారు. తమవి ఇస్లామాబాద్‌తో రాజకీయక, సాంస్కృతిక, వ్యూహాత్మక సంబంధాలని వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సహకారం విస్తరణ కోసం అజర్‌బైజాన్ పాకిస్థాన్ మధ్య ఇంటర్‌గవర్నమెంటల్ కమిషన్ ఏర్పాటుపై కూడా షరీఫ్‌తో అలియోవ్ చర్చించారు. కాగా, దీనికి ముందు అజర్‌బైజాన్ మీడియా.. మరోసారి షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) లో పూర్తిస్థాయి సభ్యత్వం రాకుండా భారత్ మరోసారి అడ్డుకుందని పేర్కొంది. 'అజర్‌బైజాన్ శాంతి ఎజెండాలో భాగంగా బాకును సమన్వయం చేసుకుంటూ అర్మేనియాతో దౌత్య సంబంధాలను పరిగణనలోకి తీసుకోవాలనే ఇటీవల పాక్ నిర్ణయించింది. దీంతో షాంఘై సహకార సంస్థలో పూర్తి సభ్యత్వం కోసం అజర్‌బైజాన్ దరఖాస్తును భారత్ మరోసారి అడ్డుకుంది' అని ఆరోపించింది. కాగా, ఇరుగుపొరుగు దేశాలైన అర్మేనియా, అజర్‌బైజాన్ మధ్య క్షూడా కొన్నేళ్లుగా ఘర్షణలు జరుగుతోన్న విషయం తెలిసిందే.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

పాకిస్థాన్‌లో మంగళవారం రాత్రి ఆత్మాహుతి దాడి చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది మరణించగా, సుమారు 18 మంది గాయపడ్డారు. బలోచిస్థాన్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు అతావుల్లా మెంగల్ వర్ధంతి సందర్భంగా బలోచ్ రాజధాని క్వెట్టాలో బీఎన్‌పీ రాజకీయ సమావేశం నిర్వహించింది. సభకు వందలాది మంది బలోచ్ మద్దతుదారులు హాజరయ్యారు. సమావేశం జరుగుతుండగా ఓ వ్యక్తి ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దీంతో ఘటనాస్థలంలోనే పలువురు ప్రాణాలొదిలారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాంబు దాడి జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయకచర్యలు ప్రారంభించనట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని తనిఖీలు చేపట్టాయి. దాడికి సంబంధించి ఏ ఉగ్ర సంస్థ ఇంతవరకు ప్రకటన చేయలేదు.

# వర్కర్స్ ఓవర్ బిలియనీర్స్

అమెరికాలో లేబర్ డే సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న పరిపాలనా విధానాలకు వ్యతిరేకంగా వేలాది మంది కార్మికుల నిరసనలు హోరెత్తాయి. సోమవారం అమెరికాలోని 50 రాష్ట్రాలలో భారీ సంఖ్యలో ఆందోళన కారులు నిరసన ప్రదర్శనలు నిర్వ హించారు. కార్మికుల రక్షణను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మి కులు 'వర్కర్స్ ఓవర్ బిలియనీర్స్' అనే బ్యానర్లు పట్టుకుని నిరసన ర్యాలీల్లో ప్రదర్శించారు. కార్మికులకు రక్షణ కల్పించాలని, పాఠశాలలకు పూర్తి స్థాయిలో నిధులు అందించాలని, అందరికీ ఆరోగ్య సంరక్షణ, ఇళ్లు కల్పించాలని, కార్పొరేట్ల అవినీతికి ముగింపు పలకాలని, అణగారిన వర్గాలపై దాడులు ఆపాలని కార్మికులంతా డిమాండ్ చేశారు. ట్రంప్ పరిపాలన సమైఖ్యతను దెబ్బతీస్తుందని నిరసనకారులు తీవ్రంగా ధ్వజమెత్తారు. న్యూయార్క్‌లో ట్రంప్ టవర్ వెలుపల వేలాదిమంది గుమిగూడి ట్రంప్ ఫాసిస్టు అని, అతను పదవి నుంచి దిగిపోవాలని ముక్తకంఠంతో నినాదాలు చేశారు.

# దేశీయంగా తయారైన తొలి మైక్రోప్రాసెసర్ 'విక్రమ్ 3201' ఆవిష్కరణ





న్యూఢిల్లీ: సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ మరో భారీ ముందడుగు వేసింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'విక్రమ్ 3201' అనే 32బిట్ మైక్రోప్రాసెసర్‌ను మంగళవారం ఆవిష్కరించింది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. ఢిల్లీలో జరిగిన సెమీకండక్టర్ పరిశ్రమల సమావేశంలో ఈ చిప్‌ను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధాని నరేంద్ర మోదీకి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని, ఈ మైక్రోచిప్‌లను 'డిజిటల్ డైమండ్స్'గా అభివర్ణిస్తూ, భవిష్యత్ ప్రపంచం చిప్‌ల ఆధారంగానే నడుస్తుందని స్పష్టం చేశారు.'విక్రమ్ 3201' ప్రాసెసర్‌ను ప్రత్యేకంగా అంతరిక్ష ప్రయోగాల కోసం రూపొందించారు. ఇది అంతరిక్షంలోని అత్యంత కఠినమైన వాతావరణాన్ని, అంటే తీవ్రమైన ఉష్ణోగ్రతలను, అధిక రేడియేషన్‌ను సైతం తట్టుకోగలదు. అంతరిక్ష, ఏరోస్పేస్ రంగాల్లో అత్యంత విశ్వసనీయమైన 'ఆడా' ప్రోగ్రామింగ్ భాషకు ఇది సపోర్ట్ చేస్తుంది. ఇదివరకే ఉన్న 16బిట్ 'విక్రమ్ 1601' చిప్‌కు ఇది అధునాతన వెర్షన్.పంజాబ్‌లోని మొహాలీలో ఉన్న సెమీకండక్టర్ లాబొరేటరీ (%ూజూ%) లో 180 నానోమీటర్ల టెక్నాలజీతో ఈ చిప్‌ను తయారు చేశారు. ఇప్పటికే పీఎస్‌ఎల్‌వీసీ60 మిషన్‌లో దీనిని విజయవంతంగా పరీక్షించడం ద్వారా దీని పనితీరును నిర్ధారించారు. ఈ చిప్‌తో పాటు అవసరమైన సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను కూడా ఇస్రోనే అభివృద్ధి చేయడం విశేషం. దీనివల్ల విదేశీ ఎలక్ట్రానిక్స్‌పై ఆధారపడాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుంది .ఈ మైక్రోప్రాసెసర్ కేవలం అంతరిక్ష ప్రయోగాలకే పరిమితం కాదు. రక్షణ, ఏరోస్పేస్, ఆటోమోటివ్ వంటి కీలక రంగాల్లో కూడా దీనిని వినియోగించుకోవచ్చు. ఈ ఆవిష్కరణతో భారత్ సెమీకండక్టర్ల తయారీలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, తైవాన్, అమెరికా వంటి దేశాలతో పోటీ పడుతూ ప్రపంచంలోనే సెమీకండక్టర్ హబ్‌గా ఎదిగేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీ నుంచి ఇండోర్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం వెనక్కి



**న్యూఢిల్లీ:** ఢిల్లీ నుంచి ఇండోర్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానంలో ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుడి ఇంజిన్‌లో మంటలు చెలరేగినట్లు ఫైర్ అలారం హెచ్చరికలు రావడంతో, పైలట్లు వెంటనే అప్రమత్తమై విమానాన్ని వెనక్కి మళ్లించి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ చేశారు., ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ2913 విమానం ఆగస్టు 31న ఢిల్లీ నుంచి ఇండోర్‌కు బయల్దేరింది. గాల్లోకి లేచిన కాసేపటికే, కాక్‌పిట్‌లోని సిబ్బందికి కుడి వైపు ఇంజిన్‌లో మంటలు వ్యాపించినట్లు సాంకేతిక సూచికలు అందాయి. దీంతో పైలట్లు ప్రామాణిక భద్రతా నియమాలను అనుసరించి, వెంటనే ఆ ఇంజిన్‌ను ఆపివేశారు. అనంతరం విమానాన్ని తిరిగి ఢిల్లీ విమానాశ్రయానికి మళ్లించారు.ఈ ఘటనపై ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒకరు స్పందిస్తూ, ''తొలుత పైలట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు అత్యంత తీవ్రమైన అత్యవసర పరిస్థితిని సూచించే 'మేడే' కాల్ చేశారు. అయితే, పరిస్థితిని సమీక్షించిన తర్వాత ప్రమాద తీవ్రత తక్కువగా ఉందని నిర్ధారించుకుని, దానిని 'పాన్‌పాన్' కాల్‌గా మార్చారు'' అని వివరించారు. 'పాన్‌పాన్' అనేది అత్యవసరం కాని, కానీ తీవ్రమైన పరిస్థితిని తెలియజేస్తుందని ఆయన స్పష్టం చేశారు.''విమానం ఢిల్లీలో అత్యవసరంగా ల్యాండ్ కాలేదని, సాధారణ ల్యాండిరగ్ జరిగిందని మేము స్పష్టం చేస్తున్నాం'' అని ఆ ప్రతినిధి తెలిపారు. సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించడం వల్ల ప్రయాణికులకు ఎలాంటి అపాయం జరగలేదని, అందరూ సురక్షితంగా ఉన్నారని సంస్థ పేర్కొంది.

# ఢిల్లీ అల్లర్ల కేసులో ఉమర్ ఖలీద్‌కు షాక్.. బెయిల్ తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో 2020లో జరిగిన అల్లర్ల కేసులో జవహార్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) మాజీ విద్యార్థులు ఉమర్ ఖలీద్ , షార్జీల్ ఇమామ్‌లకు బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. అల్లర్ల కేసులో వారి పాత్ర తీవ్రమైందని తెలిపింది. దీనిపై వేగంగా విచారణ జరపడం రాజ్యానికి హానికరమని పేర్కొంది. వారిపై వచ్చిన ఆరోపణలను తేలికగా తీసుకోలేమని స్పష్టం చేసింది. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), ఎన్‌ఆర్సీలపై వీరిద్దరూ ప్రజలను తప్పుదారి పట్టించారని, ముస్లిం సమాజంలో భయానక వాతావరణాన్ని సృష్టించారని తెలిపింది. రెచ్చగొట్టే ప్రసంగాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొంది. ముస్లిం జనాభా ఉన్న ప్రాంతాల్లో వాట్సాప్ గ్రూపులను సృష్టించి, కరపత్రాలను పంపిణీ చేశారని, నిరసనలకు పిలుపునిచ్చారని తెలిపింది. ఇవి సాధారణ నిరసనలు కావని దీనివల్ల దేశ సమగ్రత, సార్వభౌమత్వానికి ప్రమాదమని వ్యాఖ్యానించింది. పౌరులకు శాంతి యుతంగా నిరసన తెలిపే హక్కు ఉందని కానీ దాని ముసుగులో హింసను సహించలేమని తెలిపింది. వీరిద్దరితో సహా మరో ఏడుగురికి కూడా బెయిల్ తిరస్కరించింది. కాగా, 2020 ఫిబ్రవరిలో ఈశాన్య డిల్లీలో అల్లర్లు చెలరేగాయి. ఈ ఘటనలో 50 మంది మరణించగా వందలాది మంది గాయపడ్డారు. అనంతరం అదే ఏడాది సెప్టెంబర్ 10న ఉమర్ ఖలీద్‌ను అరెస్టు చేసిన పోలీసులు ఆయనపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఆయన జైలులోనే ఉండగా ట్రయల్ కోర్టు బెయిల్ పిటిషన్ తిరస్కరించడంతో హైకోర్టును ఆశ్రయించారు. అయినప్పటికీ ఆయనకు ఊరట లభించలేదు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in